# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త

మంగళవారం 02, డిసెంబర్ 2025 | 16 పేజీలు




## నేడే భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం ప్రారంభం

చారిత్రాత్మక ఘట్టానికి సర్వాంగ సుందరంగా ముస్తాబు

ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి

పరిశీలనలో రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి తుమ్మల

16వ పేజీలో...



## నేటితో రెండో విడత..
# నామినేషన్లు క్లోజ్

2వ పేజీలో...

రేపటి నుంచి మూడోవిడత నామినేషన్లు

పంచాయతీల్లో కొనసాగుతున్న బుజ్జగింపుల పర్వం


అభ్యర్థుల ఎంపికలో తికమకలు

మూడో విడత అభ్యర్థుల ఎంపికపై చర్చ

రెబెల్స్ ను బుజ్జగించి విత్ డ్రా చేయించేందుకు కసరత్తులు

**కొత్తగూడెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియల భాగంగా మొదవిట్టి విడత పోలింగ్ జరగనున్న గ్రామపంచాయతీలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తికాగా, ఆదివారం నుండి రెండో విడత పోలింగ్ జరిగే గ్రామపంచాయతీలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది మంగళవారంతో రెండో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కూడా ముగియనుంది దీంతో అధికార పార్టీతో పాటు అఖిలపక్షం ప్రతిపక్షం పార్టీలు మూడో విడతలో ఎన్నికల జరిగే పంచాయతీలో అభ్యర్థులను ఖరారు చేసే పనిలో తికమక పడుతున్నట్లు తెలుస్తోంది ఇప్పటికే ఆయా పార్టీలో సీనియర్ నాయకులుగా ఉండి టికెట్ ఆశించిన వారు పార్టీ మద్దతు దొరకపోవడంతో రెబెల్స్ గా మారి మొదటి రెండు విడుదల్లో నామినేషన్లు దాఖలు చేసినట్లు చర్చలు జరుగుతున్నాయి అయితే రెబెల్స్ ఉంటే తమ పార్టీలో ఓట్లు చీలే అవకాశం ఉందని దీని కారణంగా

2వ పేజీలో...



## స్థానిక సమరంలో అభ్యర్థుల..
# ఆశలు గల్లంతు..?

నామినేషన్ పత్రాల్లో తప్పిదాలకు తిరస్కరణ...?

సవరణ కోసం ఆర్డీవోకు అప్పీల్...

అవకాశం కల్పించాలని అభ్యర్థులు వేడుకోలు..

నేడు తేలనున్న అభ్యర్థులు భవితవ్యం..!

**కొణిజర్ల, ప్రభాతవార్త** గ్రామ పంచాయతీ ఎన్నికలో పోటీ చేసి గ్రామాభివృద్ధికి బంగారు బాటలు వేసి గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించాలనే కలల లక్ష్యసాధనతో సంసిద్ధమై ముందడుగు వేసి, స్థానిక సంస్థల ఎన్నికల బరిలో పోటీ చేస్తూ దాఖలు చేసిన నామినేషన్ పత్రాల్లో అవగాహనలేమితో పొరపాటున వేసిన చిన్న అక్షర తప్పిదం అభ్యర్థుల ఆశలు గల్లంతై గుండె జారీ తల ఎత్తుకోలేని దుఃఖ దుస్థితి దాపరించింది..వివరాల్లోకి వెళ్తే సాధారణంగా ఒక వార్డులో పోటీ చేయడానికి నామినేషన్ వేసే అభ్యర్థికి అదే వార్డులో ఉన్న వ్యక్తి మాత్రమే బలపరచాల్సిన నిబంధన ఉన్నది. కానీ కొందరు అభ్యర్థులు నామినేషన్

## నేటి సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

సమీక్ష సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు



16వ పేజీలో...




## నేటితో రెండో విడత నామినేషన్లు క్లోజ్

**(మొదటి పేజీ తరువాయి..)**

(మొదటి పేజీ తరువాయి..)

తమ అభ్యర్థులు గెలుపు మరింత సంకటంగా మారనుందని గుర్తించిన అధినాయకత్వాలు రెబల్స్ ను బుజ్జగించి విత్రాలు చేయించే పనిలో పడ్డట్టు తెలుస్తోంది దీనికోసం ఆయా గ్రామాల్లో రాత్రి సమయాల్లో రహస్యంగా సమావేశాలు ఏర్పాటు చేసి బుజ్జగిప్పుల పర్వం కొనసాగిస్తున్నట్లు అవగతం అవుతుంది.

**నేటితో రెండో విడత నామినేషన్లు క్లోజ్...**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాలకు ఒకవైపు నామినేషన్ల దాఖలు ప్ర క్రియ పూర్తి కాగా, మరోవైపు రెండో విడత పోలింగ్ జరిగే గ్రామాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మంగళవారంతో ముగుస్తుంది. బుధవారం నుంచి మూడో విడత ఎన్నికలు జరిగే పంచాయతీలకు నామినేషన్లు స్వీకరించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసారు.

**పంచాయతీల్లో కొనసాగుతున్న బుజ్జగింపుల పర్వం...**

నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయిన పంచాయతీలో ఆయా పార్టీల నాయకులు బుజ్జగింపుల పర్వం కొనసాగించినట్లు తెలుస్తోంది. పార్టీ నుంచి టికెట్ ఆశించి మద్దతు రానివారు రెబెల్స్ గా మారి నామినేషన్లు దాఖలు చేయడంతో వారిని బుజ్జగించి ఎలాగైనా విత్ డ్రాలు చేయించే పనిలో పడ్డట్టు చర్చలు జరుగుతున్నాయి. కొన్ని గ్రామాల్లో నామినేషన్ల ఉప సంహారణపై చర్చలు, బుజ్జగింపులు నడుస్తుండగా, మిగిలిన చోట్ల ఎవరు నామినేషన్ వేయాలనే అంశంపై డిస్క షన్స్ జరుగుతున్నాయి. పార్టీ సపోర్ట్ చేసిన అభ్యర్థిగా ఒకరు నామినేషన్ వేస్తు, వారికి వ్యతిరేకంగా, రెబల్స్‌గా నామినేషన్ వేసిన వారిని ఉపసంహరింపజేసేందుకు చర్చలు జరుగుతున్నాయి. దీంతో అన్ని గ్రా మాల్లో ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల సందడే కనిపిస్తోంది.

**తొలి విడతలో నామినేషన్లు పూర్తి...**

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో మొదటి విడతలో ఎన్నికల్లో నామినేషన్ల జోరు కొనసాగింది. జిల్లాలోని ఎనిమిది మండలాల్లోని 159 గ్రామపంచాయతీ సర్పంచ్ లకు 813 నామినేషన్లు, 1,436 వార్డు మెంబర్ల స్థానాలకు 3,485 నామినేషన్లు దాఖలయ్యాయి. చివరి రోజైన శనివారం614 సర్పంచ్ పదవులకు, 3,020వార్డు స్థానాలకు నామి నేషన్లు వచ్చాయి. అశ్వాపురం, భద్రాచలం. బూర్గంపహాడ్, చర్ల, దుమ్ముగూడెం, కరకగూడెం. మణుగూరు, పినపాక మండలాల్లోని 159 గ్రామ పంచాయతీలతో పాటు 1436 స్థానాలకు నామినే షన్లను ఎన్నికల అధికారులు తీసుకున్నారు. అశ్వాపురం మండలంలోని రామచంద్రపురం పంచాయతీలోని ఏడు వార్డు ఎస్సీకి రిజర్వేషన్ అయింది. ఇక్కడ ఐదుగురు ఓటర్లు మాత్రమే ఎస్సీ లున్నారు. గవర్నమెంట్ ఎంప్లాయ్ గా ఉన్న ఒక్కరు నామినేషన్ వేశారు. మిగిలిన నలుగురు నామినేష న్ వేసేందుకు ఇంట్రస్ట్ చూపలేదు. గవర్నమెంట్ ఉద్యోగి నామినేషన్ ను నామినేషన్ల పరిశీలనలో పరిశీలించనున్నారు.

**నేటితో రెండో విడత నామినేషన్లు క్లోజ్...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట, చంద్రుగొండ, పాల్వంచ మండలాల్లో 155 పంచాయతీలకు, 1,384 వార్డులకు నామినేషన్లు అభ్యర్థులు దాఖలు చేస్తున్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సాయంత్రం ఐదు గంటల వరకు ఉండటంతో ఆయా నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద గడువు సమయం ముగిసే వరకు క్యూలో ఉన్న వారందరిని లోపలికి అనుమతించడంతో రాత్రి 8 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది రెండో విడతలో ఎంతమంది నామినేషన్లు దాఖలు చేశారని వివరాలను చివరి రోజు అధికారికంగా వెల్లడించనున్నట్లు తెలుస్తోంది.

# నేడే భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం ప్రారంభం

**చారిత్రాత్మక ఘట్టానికి సర్వాంగ సుందరంగా ముస్తాబు**

**ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**పరిశీలనలో రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి తుమ్మల**



**కొత్తగూడెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

తెలంగాణలో తొలి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం (డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ) ప్రారంభోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని మౌలిక సదుపాయాలు, విభాగాల ఏర్పాట్లు, ఆతిథ్య సదుపాయాలు, భద్రత, సభాస్థలి ఏర్పాట్లు, రవాణా నిర్వహణ వంటి అంశాలను శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. మంగళవారం జరగనున్న ప్రారంభోత్సవం సందర్భంగా ఏ లోపం ఉండకుండా సమన్వయంతో పనిచేయాలని సంబంధిత విభాగాలకు ఆయన ప్రత్యేక సూచనలు జారీ చేశారు. దేశంలోనే తొలి పూర్తిస్థాయి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా అవతరించబోయే ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యవేక్షణలో పూర్తయ్యాయి. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ యూనివర్సిటీ అధికారికంగా ప్రజలకు అంకితం కానుంది. మౌలిక సదుపాయాలతో ప్రకాశవంతంగా తీర్చిదిద్దిన యూనివర్సిటీ ప్రాంగణం ప్రాంతీయ గౌరవాన్ని మరింత పెంచింది. కొత్తగూడెం ప్రాంతం విస్తారంగా కలిగిన బొగ్గు గనులు, ఖనిజ వనరులు, భూమి అంతర్గత నిర్మాణాలకు సంబంధించిన విశిష్టతల నేపథ్యంలో, గతంలో స్థాపించబడిన మైనింగ్ ఇంజినీరింగ్ కాలేజీని ఆధునిక భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా మార్చడం రాష్ట్ర ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం. ఈ విద్యాసంస్థ ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులతో పాటు దేశమంతటా ఉన్న విద్యార్థులకు అత్యున్నత శాస్త్రీయ పరిశోధనా అవకాశాలను అందించనుంది.

**తెలంగాణలో తొలి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం...**

జియాలజీ, జియోఫిజిక్స్, జియోకెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ వంటి కీలక విభాగాలతో కూడిన ప్రత్యేక కోర్సులు ఏర్పాటు చేయబడుతున్నాయి. వీటి ద్వారా ఖనిజ అన్వేషణ, భూకంప శాస్త్రం, హైడ్రోజియాలజీ, జలవనరుల నిర్వహణ, విపత్తు నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో విద్యార్థులు ప్రామాణిక జ్ఞానం, ఆధునిక పరిశోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించనుంది. కోల్ మైన్స్ కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం ప్రాంత ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భూకంప విశ్లేషణ, వరదల అధ్యయనం, భూగర్భ జలాల పరిశోధన, ఖనిజ సంపద అన్వేషణకు శాస్త్రీయ వేదికగా ఈ విశ్వవిద్యాలయం నిలవనుంది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం స్థాపన తెలంగాణ విద్యా రంగంలో చారిత్రాత్మక ఘట్టం అని అన్నారు. ఈ ప్రాంత భౌగోళిక ప్రత్యేకతలు, ఖనిజ సంపద, పర్యావరణ వైవిధ్యం భూవిజ్ఞాన రంగానికి అమూల్యమైన వనరు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్ తరాలకు శాస్త్రీయ ప్రపంచంలో కొత్త అవకాశాలను సృష్టిస్తుంది అని తెలిపారు. భూగర్భ జలాలు, ఖనిజ సంపద నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ వంటి కీలక రంగాలకు నిపుణులను తీర్చిదిద్దడంలో ఈ వర్సిటీ కేంద్ర పాత్ర పోషిస్తుంది అని అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ తెలంగాణ శాస్త్రీయ అభివృద్ధి ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని రాసే చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. రేపటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిశీలన లో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ ఫ్రీ నల్గొండ మన లక్ష్యం

**నల్గొండ టౌన్ డిసెంబర్ 01, ప్రభాతవార్త:**

నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల(అటానమస్) అధ్వర్యంలో సోమవారం యన్ యస్ యస్ యూనిట్స్ జువాలజి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటి వైద్యులు, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్, నల్గొండ ఐ ర్ సి ఎస్ వైస్ ప్రెసిడెంట్ విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. అవసర పరిస్థితులలో రక్తమార్పిడి, సిరంజీలు మరియు పచ్చబొట్లకు వాడే నిడిల్స్ విషయంలో సురక్షిత పద్ధతులను పాటిస్తూ విశృంఖల శృంగారానికి దూరంగా ఉండాలని అని హెచ్ఐవి /ఎయిడ్స్ పేషెంట్స్ ను దయతో చూడాలని మానవతా హృదయముతో మెలగాలని, అవగాహనతో ఎయిడ్స్ ను నివారించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో యన్ యస్ యస్ యూనిట్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్, యమ్ వెంకట రెడ్డి, యన్ కోటయ్య, కె. శివరాణి, డాక్టర్ ఏ.మల్లేశం, డాక్టర్ బి.అనిల్ కుమార్, యమ్ సావిత్రి, డాక్టర్ వెల్దండి శ్రీధర్, డాక్టర్ జ్యోస్న బోధన మరియు బోధనేతర సిబ్బంది యన్ యస్ యస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## స్థానిక సమరంలో అభ్యర్థుల ఆశలు గల్లంతు...?

(మొదటి పేజీ తరువాయి..)

పత్రాన్ని పూర్తి చేయడంలో అవగాహనాలోపంతో నామినేషన్ వేసిన వార్డులో వేరే వార్డులో ఓటు ఉన్న అభ్యర్థి పేరు రాసి సంతకం చేసి సమర్పించడం జరిగింది. ఆ మరుసటి రోజు అందరి నామినేషన్ పత్రాలను ఆర్ఓ సమక్షంలో అధికారులు స్క్రూటిని చేయడంతో కొందరి నమ్మాపత్రాల్లో చిన్న చిన్న అక్షర పదాల తప్పిదాలని గురించి తిరస్కరణ చేయడం జరిగింది. ఇలా ఒక్క కొణిజర్ల మండలంలో చిన్నమునగాల, పెద్దమునగాల, అన్నవరం, తదితర గ్రామాల్లో వార్డు మెంబెర్లకు పోటీ చేసిన సుమారు 35 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలు తిరస్కరించడం జరిగింది. మంగళవారం నాడు ఆయా నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో అధికారులు చెల్లుబాటైన నామినేషన్ల వివరాలు ప్రకటించారు. తీరా చూస్తే కొందరి పేర్లు లేకపోవడంతో సంబందించిన ఆర్ఓ అధికారులను వివరణ కోరగా వారు చేసిన తప్పిదలను తెలిపి, ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చు అని వివరణ తెలుపడంతో వారు సవరణకు అవకాశం కల్పించి పోటీలో ఉండేలా అవకాశం కల్పించాలని ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. నేడు తేలనున్న తిరస్కరణకు గురైన అభ్యర్థుల భవిష్యత్తు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసి ఎన్నికల నియమావళి, నామపత్రాల ఎలా పూర్తి చేసుకోవాలో గ్రామ పంచాయతీల్లో అవగాహన కల్పించి అభ్యర్థులు నామినేషన్ వేసుకునే విధంగా పటిష్ట ఏర్పాట్లు చేయకుండా నామినేషన్ వేయడానికి కేవలం మూడు రోజులు మాత్రమే అవకాశం కల్పించినారని, రొండు రోజులు పార్టీల పొత్తులు కుదుర్చుకోవడానికే సమయం పట్టిందని చివరి వక్కరోజు హడావిడికి తోడు నామపత్రాల ఎలా పూర్తి చేయాలో, ఆసలు చదువురాని వాళ్ళు పోటీ చేసి వేరే చదువుకున్న వాళ్లతో రాయించుకుంటే వాళ్ళు కూడా పొరపాటున తప్పిదలు రాయడంతో తిరస్కరణకు గురై పోటీలో ఉండడం ప్రశ్నార్థకంగా మారిన దుఃఖ దుస్థితి దాపరించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి నేడు నెలకొన్నది. ఇట్టి సమస్యపై సంబంధిత ఎలక్షన్ కమిషన్ అధికారులు పెద్ద మనసు చేసుకొని నామినేషన్ పత్రాల్లో తప్పుదాల సవరణకు అవకాశం కల్పించి ఆదుకోవాలని అభ్యర్థులు వేడుకుంటున్నారు.

## ఎన్నికల్లో నీకెదురుండదు.. పోటీ చెయ్..!

**చిట్యాల రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త :**

గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి జోరందుకుంది. చాలా మంది ఇతరుల మాటలు విని, రాజకీయాలపై ఆసక్తి, అవగాహన లేకపోయినా నామినేషన్లు వేసి ఎన్నికల బరిలో దిగిన అభ్యర్థులు సంఖ్య ఎక్కువ పెరుగు తుంది. కొంతమంది ఏమీ తెలియని వాళ్లని కొందరు ఉసిగొల్పుతున్నారు. నీకు ఊరిలో మంచి పేరుందని కొందరు, నీవు నీవు పోటీ చేస్తే ఎదురుండదని ఇంకొందరు, ప్రత్యర్థిని ఎదుర్కొనే సత్తా నీకే ఉందని చాలామంది రెచ్చగొడుతున్నారు. నీవు పోటీ చెయ్.. నీవెంటే ఉంటామంటూ నమ్మ బలుకుతున్నారు. వీరు ఎన్నికల బరిలో దిగి ఆర్థికంగా నష్టపోతున్నారు. రాజకీయ లెక్కలు, కుల సంఘాల నిర్ణయాలు తెలియక చాలామంది నామినేషన్లు వేశారు. ఇలా పోటీచేసే గతంలో చాలామంది నష్టపోగా.. ప్రస్తుతం అదే తీరు కొనసాగుతుండటం గమనార్హం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇది సర్వసాధారణంగా మారింది.

## బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 1**



నల్లగొండ జిల్లాలో ఎయిడ్స్ పై అవగాహన కల్పించి ముఖ్యంగా దివ్యాం గులకు కూడా దీని బారిన పడకుండా అవగాహన కల్పించిన నార్కెట్పల్లి మండలానికి చెందిన అక్షర కిరణం స్వచ్ఛంద సొసైటీ నిర్వాహకులు మేదరి కిరణ్ కు సోమవారం సందర్భంగా డిఎంహెచ్వో మరియు ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డును అందించారు. మేదరి కిరణ్ దివ్యాంగుల ఆశ్రమం నడిపిస్తూ అదేవిధంగా సమాజంలో ఎవరు కూడా భయంకరమైన ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా అవగాహన కల్పించడానికి ఎంతో కృషి చేశారని డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్ అభినందించారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింతగా పెంచిందని ముమ్ముందు ఈ సేవ కార్యక్రమంలో మరింతగా కృషి చేస్తానని ఈ సందర్భంగా కిరణ్ అన్నారు.

# స్థానిక సమరంలో అభ్యర్థుల ఆశలు గల్లంతు...?

**నామినేషన్ పత్రాల్లో తప్పిదాలకు తిరస్కరణ...?**

**సవరణ కోసం ఆర్డీవోకు అప్పీల్.**

**..అవకాశం కల్పించాలని అభ్యర్థులు వేడుకోలు..**

**నేడు తేలనున్న అభ్యర్థులు భవితవ్యం.**

**.!కొణిజర్ల డిసెంబర్ 01 ప్రభాత వార్త :**

గ్రామ పంచాయతీ ఎన్నికలో పోటీ చేసి గ్రామాభివృద్ధికి బంగారు బాటలు వేసి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించాలనే కలల లక్ష్యసాధనతో సంసిద్ధమై ముందడుగు వేసి, స్థానిక సంస్థల ఎన్నికల బరిలో పోటీ చేస్తూ దాఖలు చేసిన నామినేషన్ పత్రాల్లో అవగాహనలేమితో పొరపాటున వేసిన చిన్న అక్షర తప్పిదం అభ్యర్థుల ఆశలు గల్లంతై గుండె జారీ తల ఎత్తుకోలేని దుఃఖ దుస్థితి దాపరించింది..వివరాల్లోకి వెళ్తే సాధారణంగా ఒక వార్డులో పోటీ చేయడానికి నామినేషన్ వేసే అభ్యర్థికి అదే వార్డులో ఉన్న వ్యక్తి మాత్రమే బలపరచాల్సిన నిబంధన ఉన్నది. కానీ కొందరు అభ్యర్థులు నామినేషన్ పత్రాన్ని పూర్తి చేయడంలో అవగాహనాలోపంతో నామినేషన్ వేసిన వార్డులో వేరే వార్డులో ఓటు ఉన్న అభ్యర్థి పేరు రాసి సంతకం చేసి సమర్పించడం జరిగింది. ఆ మరుసటి రోజు అందరి నామినేషన్ పత్రాలను ఆర్ఓ సమక్షంలో అధికారులు స్క్రూటిని చేయడంతో కొందరి నమ్మాపత్రాల్లో చిన్న చిన్న అక్షర పదాల తప్పిదాలని గురించి తిరస్కరణ చేయడం జరిగింది. ఇలా ఒక్క కొణిజర్ల మండలంలో చిన్నమునగాల, పెద్దమునగాల, అన్నవరం, తదితర గ్రామాల్లో వార్డు మెంబెర్లకు పోటీ చేసిన సుమారు 35 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలు తిరస్కరించడం జరిగింది. మంగళవారం నాడు ఆయా నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో అధికారులు చెల్లుబాటైన నామినేషన్ల వివరాలు ప్రకటించారు. తీరా చూస్తే కొందరి పేర్లు లేకపోవడంతో సంబంధించిన ఆర్ఓ అధికారులను వివరణ కోరగా వారు చేసిన తప్పిదలను తెలపి, ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చు అని వివరణ తెలుపడంతో వారు సవరణకు అవకాశం కల్పించి పోటీలో ఉండేలా అవకాశం కల్పించాలని ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. నేడు తేలనున్న తిరస్కరణకు గురైన అభ్యర్థుల భవిష్యత్తు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసి ఎన్నికల నియమావళి, నామపత్రాల ఎలా పూర్తి చేసుకోవాలో గ్రామ పంచాయతీల్లో




అవగాహన కల్పించి అభ్యర్థులు నామినేషన్ వేసుకునే విధంగా పటిష్ట ఏర్పాట్లు చేయకుండా నామినేషన్ వేయడానికి కేవలం మూడు రోజులు మాత్రమే అవకాశం కల్పించినారని, రెండు రోజులు పార్టీల పొత్తులు కుదుర్చుకోవడానికే సమయం పట్టిందని చివరి వక్కరోజు హడావిడికి తోడు నామపత్రాల ఎలా పూర్తి చేయాలో, అసలు చదువురాని వాళ్ళు పోటీ చేసి వేరే చదువుకున్న వాళ్లతో రాయించుకుంటే వాళ్ళు కూడా పొరపాటున తప్పిదలు రాయడంతో తిరస్కరణకు గురై పోటీలో ఉండడం ప్రశ్నార్థకంగా మారిన దుఃఖ దుస్థితి దాపరించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి నేడు నెలకొన్నది. ఇట్టి సమస్యపై సంబంధిత ఎలక్షన్ కమిషన్ అధికారులు పెద్ద మనసు చేసుకొని నామినేషన్ పత్రాల్లో తప్పుదాల సవరణకు అవకాశం కల్పించి ఆదుకోవాలని అభ్యర్థులు వేడుకుంటున్నారు.

## ముచ్చర్ల బిఆర్ఎస్ అభ్యర్థిగా లూసి నామి నేషన్



**కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,బిఆర్ఎస్ సర్పం చ్ అభ్యర్థి జాటోత్ జాయ్ లూసి సోమ వారం తమ నామి నేషన్ దాఖలు చేశా రు.స్థానిక పంచాయతీ కార్యాలయంలో సంబంధిత అధికారులకు తమ నామినే షన్ పత్రాన్ని సమర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తాను శక్తి వంచన లేకుండా తోడ్పడు తానని,గ్రామ ప్రజలు తనను ఎన్నికల్లో ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## పులి చెరువును పర్యాటక ప్రాంతం చేయడమే లక్ష్యం

**..ఆలేరు, డిసెంబర్ 1,ప్రభాతవా**

బ్రహదూర్‌పేట పులి చెరువును పర్యాటక ప్రాంతంగా చేయడమే లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్ పేటలో సుందరీకరణ పనులు మూడు కోట్ల 14 లక్షల 60 వేల రూపాయలు అమృత్ 2.0 నిధులతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలు చెరువు వద్ద సాయంకాలం తో పాటు సెలవు రోజుల్లో వచ్చి గడిపే అందుకు అవసరమైన కల్పించనున్నారు. చెరువు వద్ద కట్ట విస్తరణ, గ్రీనరీ, లైటింగ్, బెంచీలు, పూల మొక్కలు, ఏర్పాటు చేసి అంతా పచ్చగా ఉండేలా సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. పట్టణాలలో పెరుగుతున్న జనాభా సంఖ్యను దృష్టిలో పెట్టుకొని చెరువులను అభివృద్ధి చేయడం కల్పించిందన్నారు. చెరువులు సుందరీకరణ ద్వారా పిల్లలతో పాటు పెద్దలు కూడా బయటికి వచ్చి పేద తీరే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణ, సమ్మయ్య, అంగడి ఆంజనేయులు, కుళ్ళ నర్సింహులు, వట్టిపల్లి లక్ష్మణ్, సిద్ధిరాజు, రాములు,కుళ్ళ సతయ్య, సిద్ధులు, పర్శి నరేష్,ఉత్తా పవన్, రాజేష్, మల్లెల శ్రీకాంత్, క్రాంతి, ఎలందర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ బీఆర్ఎస్ అభ్యర్థిగా పెరిక నాగేశ్వరరావు

**తల్లాడ, డిసెంబర్ 01, ప్రభాతవార్త**



తల్లాడ మేజర్ పంచాయితీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయ్)ను ఎంపిక చేశారు. సోమవారం నారాయణ పురంలో ఆ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి ఇంట్లో జరిగిన కార్యకర్తల సమావేశంలో నాగేశ్వర రావు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. గతంలో నాగేశ్వరరావు నీలాద్రి ఆలయ కమిటీ డైరెక్టరుగా, గౌడ సంఘం నాయకుడిగా వ్యవహరించారు. పంచాయితీ జనరల్ కావడంతో బిసి సామాజిక వర్గానికి చెందిన నాగేశ్వరరావును బీసీల ఓట్ల కోసం ఎంపిక చేసి ఉండవచ్చని తెలిసింది.

## నా భార్యను కాపురానికి పంపించండి ఎంపిడిఓ కార్యాలయం పైకి ఎక్కి ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం

**తల్లాడ, డిసెంబర్ 01, ప్రభాతవార్త**



మండల పరిధిలోని కుర్నవల్లికి చెందిన ఓ యువకుడు తన భార్య కాపురానికి రావడం లేదని సోమవారం ఎంపిడిఓ కార్యాలయంపైకి ఎక్కి బ్లేడుతో చేయి కోసుకుని, ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుర్నవల్లికి చెందిన మాదుగుల గోపి ఓ యువతితో వివాహం కాగా, వారికి ఓ పాప ఉంది. గోపి భార్యపై అనుమానంతో కొట్టగా ఆమె పుట్టింటికి వెళ్ళింది. దీంతో గోపి ఎంపిడిఓ కార్యాలయం పై ఎక్కి తన భార్య కాపురానికి రావడం లేదని ఆమె రాకుంటే నేను ఆత్మహత్య చేసుకుంటానని చెబుతుండగా విషయం తెలుసుకున్న ఎంపిడిఓ సురేష్‌బాబు, తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి విషయాన్ని పోలీస్‌లకు సమాచారం అందించగా ఆత్మహత్యాయత్నం చేసుకుంటానని బెదిరించిన సంఘటన సమీపంలోని వాలీబాల్ కోర్టు ప్రాంగణంలో ఉన్న యువతకు తెలియడంతో అక్కడికి చేరుకున్నారు. దీంతో పోలీస్‌లు సమస్య పరిష్కరిస్తామని చెబుతుండగా అదే సమయంలో భార్య, తన తల్లిదండ్రులతో అక్కడికి రావడంతో గోపి వారితో కలిసి వెళ్ళిపోయాడు. ఏది ఏమైనా తల్లాడ మండల చరిత్రలో మండల పరిషత్ కార్యాలయం ఎక్కి తన భార్యను కాపురానికి పంపించండి అని భవనం ఎక్కడం చర్చనీయాంశంగా మారింది.

# నేరాలు-దారుణాలు

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం మహా అదృష్టం



**కారేపల్లి,డిసెంబర్ 01: ప్రభాతవార్త**

అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగటం తమ అదృష్టంగా భావిస్తున్నామని అయ్యప్ప మకర జ్యోతి పీఠం గురు స్వాములు గొడుగు శ్రీనివాస్,కేశగాని బాలకృష్ణ, జంగా వెంకటేశ్వర్లు,దానబోయిన సమ్మయ్యలు అన్నారు. మండల కేంద్రంలో గల సాయిబాబా గుడి ప్రాంగణంలో గల పీఠం వద్ద గురుస్వామి మేకల సతీష్ కుమారుడు రుద్ర మన్విత్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు రుద్రమన్విత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆయురారోగ్యాలు కల్పించాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. అనంతరం గురుస్వాములు మాట్లాడుతూ ప్రతి ఏటా అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అయ్యప్ప స్వామి ఆశీర్వాదంగా భావిస్తున్నామని,కులమత భేదాలకు అతీతంగా ఆ ప్రాంతం ప్రతి బుధవారం అయ్యప్ప స్వామి అభిషేక కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం,పీఠం అయ్యప్ప నామస్మరణతో భక్తిపారవశ్యంతో నిండిపోయిందన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తేళ్ల శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు,జంగ నరేష్, అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ



**కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొమ్మినేపల్లిలో నామినేషన్ కేంద్రాన్ని ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీజ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు.నామినేషన్ల ప్రక్రియ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.నామినేషన్ ప్రక్రియను ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించాల ని కోరారు.ఎటువంటి లోటుపాట్లు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధు సూదన్,ఎంపీడీవో జీ.రవీందర్,కొమ్మినేప ల్లి, రుక్కి తండా, సాతాని గూడెం పంచా యతీల కార్యదర్శులు జి.శంకర్, ఎండి ఫజల్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**దమ్మపేట రూరల్, డిసెంబర్ ఒకటి ప్రభాతవార్త**

:ప్రమాదవశాత్తు డ్రిల్లింగ్ యంత్రం 11 కేవీ విద్యుత్ వైర్లు తాగడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నాగుపల్లి వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నాగపల్లి సీతారామ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కెనాల్ వద్ద డ్రిల్లింగ్ యంత్రం పనిచేస్తుందని ప్రమాదవశాత్తు 11 కేవీ విద్యుత్ వైర్లను తాకటంతో డ్రిల్లింగ్ మిషన్ ఆపరేటర్ రామ్ సింగ్ గౌండ్ (25) అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ప్రాజెక్టు సూపర్వైజర్ కృష్ణంరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## బైండోవర్ కేసులు

**తల్లాడ, డిసెంబర్ 01, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికలా పుణ్యమా అంటూ పోలీస్‌లు బైండోవర్ కేసులపై దృష్టి సారించారు. దాదాపు గ్రామంలో బెల్టు షాపులు, కిరాణా షాపులు నిర్వహించే వారిని తహశీల్దార్ ముందు హాజరుపరుస్తున్నారు. ఒక్కో సారి బైండోవర్ కేసులతో తహశీల్దార్ కార్యాలయం జాతరను తలపిస్తుంది.

# ప్రతి అంశంపై పాజిటివ్ దృక్పథంతో వ్యవహరించాలి..

## పోలీస్ కవి ప్రసాద్

*బూర్గంపహాడ్, డిసెంబర్ 2, ప్రభాత వార్త:*

ప్రతి అంశంపై పాజిటివ్ పదంతో వ్యవహరించాలని మోటివేషనల్ స్పీకర్ పోలీస్ కవిప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.నాగినేని ప్రోలు రెడ్డి పాలెం హై స్కూల్ లో సోమవారం మండల విద్యాశాఖ అధికారి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎదు సింహరాజు అధ్యక్షతన విద్యార్థులకు మోటివేషన్ నిర్వహించారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ పిల్లలు 10/10 ఎలా సాధించాలి, జాతీయ అవార్డులు ఎలా కొట్టాలి ఉన్నతమైన ఉద్యోగాలు ఎలా సాధించాలి అనే విషయాన్ని తెలియజేశారు. పదవ తరగతిలో 561(10/10) మార్కులు దాటిన వారికి 10000/ రూపాయలు,గోల్డ్ మెడల్ ఇస్తాను అని అన్నారు. సామాజిక విలువల గురించి సామాజిక స్పృహ గురించి సబ్జెక్ట్ ని అధ్యయనం చేసే విధానం గురించి పాజిటివ్ దృక్పథం గురించి హార్డ్ వర్కింగ్ గురించి ఎన్ని గంటల వరకు చదవాలి ఎలా చదవాలి ఎలా గుర్తు పెట్టుకోవాలి ఎలా సాధించాలి అనే విషయాలు కళ్ళకు కట్టినట్లుగా కథల తోటి పద్యాలతోటి పాటలతోటి అభినయం తో మోటివేషనల్ క్లాస్ లు అందించారు. అనంతరం ఎదు సింహరాజు మాట్లాడుతూ పోలీస్ కవి ప్రసాద్ చదువుతోపాటు అన్ని విషయాలపై కథలు అభినయాల ద్వారా పిల్లలకి బోధించడం ఇటువంటి క్లాసులు ఎంతో అవసరం అని తెలియపరిచారు. ఇటువంటి క్లాసులు మన మండలం అంతా కూడా ఉంటే బాగుంటదని ఆశా భావం వ్యక్తం చేశారు. సెల్ఫోన్లకి ఈ మూడు నెలలు దూరంగా ఉండాలని టీవీ లకి దూరంగా ఉండాలని సూచించారు . పిల్లలకి చాలా ప్రేరణ కలిగిందని జీవన విధానానికి అద్దం తోడ్పడుతుందని అర్థం నిజాన్ని వ్యక్తపరుస్తుందని అలాగే గడియారం అనేది కాలం కాదనిగడియారం కూడా ఒక వస్తువేనని అయితే అది నిజమైన తత్వాన్ని చూపెడుతూ ఉందని కాబట్టి విద్యార్థులందరూ కూడా ఒక గడియారం లాగ 24 గంటలు కష్టపడాలని 24 గంటలు 24 సంవత్సరాలు వచ్చే వరకి కష్టపడాలని అప్పుడు అనుకున్న లక్ష్యాన్ని సాధించిన సులువు అవుతుందని తెలియపరిచారు. చాలా సంతోషంగా క్లాసులు వినడం జరిగింది నిజంగా సరస్వతి కటాక్షం కలిగిన మహా వ్యక్తిని చూశానని చెప్పారు . ఉపాధ్యాయ నీకు ఉపాధ్యాయులు విద్యార్థులు కూడా చాలా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పూజారి రజిత

### పార్టీ మండల అధ్యక్షులు దుగ్గంపూడి

*బూర్గంపహాడ్ ,డిసెంబర్ 2, ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పూజారి రజితను పార్టీ నియోజకవర్గ అధిష్టానం నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశానుసారం పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి సోమవారం గ్రామంలో విలేకరుల సమావేశంలో తెలియజేశారు. పార్టీ ప్రకటించిన అభ్యర్థికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ అభ్యర్థుల గెలుపు కు దోహదపడతాయని అన్నారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని రైతులకు వరద సాయం కింద 2006 ఎకరాలకు 954 మంది రైతులకు పదివేల చొప్పున ప్రభుత్వం తక్షణ సాయం అందించిన ఘనత తెలంగాణ ప్రజా ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఈ గ్రామంలోనే రైతు భరోసా కింద సుమారు 1252 మంది రైతులకు సుమారు రెండు కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో వేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఎడమ కంటి పిచ్చిరెడ్డి, సర్పంచ్ అభ్యర్థి పూజారి రజిత, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, మండల నాయకులు కాటం వెంకట్రామిరెడ్డి, దారం రామిరెడ్డి, నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి,నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము, చంచలపు శ్రీను, ముదిగొండ వీరన్న, నాగిరెడ్డి,మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు నిమ్మల హరీష్, దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి,కందుల రాము, బానోత్ సరోజ ,ఉమా, ప్రియాంక, భూపతిరావు ,సాయి ,కొమ్మిడి కృష్ణ, ఓర్సు వెంకటేష్ ,చందు, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారం పార్టీకి కొమ్ము కాస్తున్న ఎన్నికల అధికారులు..

### ..బిఆర్ఎస్ పార్టీ నేత రావులపల్లి

*భద్రాచలం ప్రభాతవార్త :*

భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల విషయంలో అధికార పార్టీకి స్థానిక ఎన్నికల అధికారులు కొమ్ముకాస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఆరోపించారు. సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేసేందుకు నిబంధనలు అనుసరించి అనర్హుడైనప్పటికీ స్క్రూట్ నీలో అతని పేరు తొలగించకుండా అధికార పార్టీ వత్తిల్లకు ఎన్నికల అధికారులు తలవంచటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల నిబందనలను ఎందుకు తుంగలో తొక్కారని ఆయన ఆరోపించారు. ఇందుకు సంబంధించి ఫిర్యాదు చేసినప్పటికీ కనీసం పట్టించుకోకపోవడం విడ్డూరమని ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు తాము సహకరిస్తూ ఉంటే ఎన్నికల అధికారులు ఈ రకంగా అధికార పార్టీకి వత్తాసు పలకటం, అనర్హులను సమర్థించటం ప్రజాస్వామ్య వ్యవస్థలో సబబు కాదని ఆయన హితవు పలికారు. కాంగ్రెసు, బిజెపి పార్టీలు రెండు ఒకటేనని డ్రామాలాడుతున్నాయని ఆయన దుయ్యబట్టారు.



## ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం స్థలం సిద్ధం

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని పెద్దనల్లబెల్లి గ్రామసమీపంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులు స్థలాన్ని కేటాయించారు. అట్టి భూమిని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ తన సిబ్బందితో కలిసి సోమవారం పరిశీలించారు. స్థలంలో ఉన్న పిచ్చిమొక్కలను, చెట్లను జేసీబీ సహాయంతో తొలగించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుమ్ముగూడెం మండలంలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం సుమారు రూ. 2కోట్ల నిధులు కేటాయించుటకు క్యాబినెట్ సమావేశంలో తీర్మానించింది. దీంతో ఆ పాఠశాల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం అవ్వనున్నాయి. పాఠశాల నిర్మాణం కోసం భూమిని కేటాయించి సిద్ధం చేశామని, దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ తెలిపారు.






## బాధిత కుటుంబానికి బ్యూటిఫుల్ లైఫ్ ఆర్థిక సహాయం

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అమర్నాథ్, స్వరూప దంపతులు కుమార్తె లావణ్యకు పిత్తాశయం సమస్యతో బాధపడుతుండగా కుటుంబానికి బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ సోమవారం ఆర్థిక సహాయాన్ని అందించారు. బీఎల్ఎఫ్ వ్యవస్థాపక ఉపాధ్యక్షుడు కణితి రాజు, సభ్యుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 2వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే నల్గొండ జిల్లా నుంచి ఏబీసీ యువభారత్ సభ్యుల తరుపున నల్గొండ జిల్లాకు చెందిన వెంకయ్య అనే దాత సహకారంతో రూ. 3వేలను కూడా బాధిత కుటుంబానికి అందించారు. బాధిత కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఎఫ్ సభ్యుడు మడకం హరీష్, శీలం సంతోష్, తాటి ప్రవీణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు కొత్తపల్లి విద్యార్థిని ఎంపిక

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త :*

సెయింట్ మేరీస్ పాఠశాల కొత్తగూడెంలో జరిగిన 53వ రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025 జిల్లా స్థాయిలో జరిగిన ప్రదర్శనలో రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి పీఎం శ్రీ కొత్తపల్లి విద్యార్థిని ఎంపిక అవడం జరిగిందని హెచ్ఎం పుణ్యం నరసింహారావు అన్నారు.సోమవారం దుమ్ముగూడెం మండలం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందించిన అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ నవంబర్ 25, 26, 27 తేదీలలో కొత్తగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో కొత్తపల్లి విద్యార్థులు పాల్గొని, వాటర్ కన్జర్వేషన్ మరియు మేనేజ్మెంట్ విభాగంలో శ్రీరామ్ 9వ తరగతి విద్యార్థి ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపిక అవ్వడం జరిగిందని, అలాగే సస్టైనబుల్ అగ్రికల్చర్ విభాగంలో యశ్వంత్ సాయి తొమ్మిదవ తరగతి విద్యార్థి ద్వితీయ బహుమతి పొందడం జరిగిందని అన్నారు. ఈ విద్యార్థులకు గైడ్ టీచర్లుగా నాగేశ్వరరావు ప్రతాప్ రామ్ దాస్, మరియు రజిత స్ఫూర్తినిస్తూ వారు రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యేవిధంగా సూచనలు సలహాలు అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడి హరికృష్ణ, చెన్నారావు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు

కొత్తగూడెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త:







రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సాధారణ ఎన్నికల పరిశీలకుడు, గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ వి. సర్వేశ్వర్ రెడ్డి సోమవారం పాల్వంచ మండల పరిధిలోని జీపీ ఉల్వనూర్, జీపీ బంజరా, జీపీ సత్యనారాయణపురం, జీపీ కోడిపుంజులవగు గ్రామపంచాయతీలను సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించి, నామినేషన్ ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా పారదర్శకంగా, సజావుగా సాగేందుకు అధికారులు అన్ని విధాలా చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు సులభతరం కావడానికి హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి, అవసరమైన మార్గదర్శకాలు సమయానుకూలంగా అందించాలని, నామినేషన్ సమర్పణ సమయంలో అధికారులు మరియు సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు, చట్టవ్యవస్థకు భంగం కలిగే సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుని, ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో శాంతియుత, నియంత్రిత వాతావరణం నెలకొనేలా చూడాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్వంచ ఎంపీడీవో, ఏటీడీఓ చంద్ర మోహన్ దమ్మపేట, ఇతర విభాగాధికారులు పాల్గొన్నారు.

# తెలుగు అక్షర క్రమంలో అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు

## నామినేషన్ పత్రంలో పేర్కొన్న పేరు ఆధారంగా

## 3వ తేదీన గుర్తుల కేటాయింపు

**చిట్యాల రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త :** ఆరున్నరేళ్ల తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతుండటంతో పల్లెల్లో సందడి మొదలైంది. చిట్యాల మండలంలోని ఆరు క్లస్టర్లలో 29న నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా నిర్వహిస్తారు. మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ, పరిశీలన పూర్తయింది. డిసెంబరు 3వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంది. ఆ తర్వాత బరిలో నిలిచే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు తెలుగు అక్షర క్రమంలో ఉంటుంది. అభ్యర్థులు నామపత్రాల్లో వారి పేర్లను ఎలా పేర్కొంటారో అలానే తెలుగు అక్షరాల క్రమాన్ని గుర్తిస్తారు. కొందరు అభ్యర్థులు తమ ఇంటి పేరును ముందుగా, మరికొందరు చివరగా పేర్కొంటారు. ఏ పేరు ముందుగా ఉంటుందో దాని తెలుగు అక్షరం ఆధారంగా గుర్తులు కేటాయిస్తారు. పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితం కావడంతో బరిలో నిలిచే అభ్యర్థులకు వివిధ రకాల గుర్తులను కేటాయించనున్నారు. గ్రామీణులకు తెలిసిన వాటినే కేటాయిస్తారు.

### సర్పంచికి గులాబీ రంగు బ్యాలెట్..

సర్పంచి ఎన్నిక నిర్వహణకు ఎన్నికల సంఘం 30 గుర్తులను కేటాయించింది. మరో గుర్తుగా నోటాను అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు ఎక్కువగా ఉంటే ప్రత్యేక బ్యాలెట్ ముద్రిస్తారు. సర్పంచి అభ్యర్థుల కోసం ఉంగరం, కత్తెర, బ్యాటు, ఫుట్ బాల్, లేడీపర్సు, టీవి రిమోట్, టూత్ పేస్టు, స్పానర్ (పాన) చెత్తడబ్బా, నల్లబోర్డు, బెండకాయ, కొబ్బరితోట, వజ్రం, బకెట్, డోర్ హ్యాండిల్, టీ జల్లెడ, చేతికర్ర, మంచం, పలక, టేబుల్, బ్యాటరీలైట్, బ్రష్, బ్యాట్స్ మ్యాన్, మనిషి, తెరచాప పడవ, బిస్కెట్, వేణువు, చైన్, చెప్పులు, గాలిబుడగ, క్రికెట్ స్టంప్స్ గుర్తులను కేటాయించారు. సర్పంచి ఎన్నికలకు సంబంధించిన గుర్తులను పింక్ రంగు బ్యాలెట్ పేపర్ పై ముద్రిస్తారు. ఆయా గ్రామాల్లో పోటీ చేసే సర్పంచి అభ్యర్థుల సంఖ్య ప్రకారం సిద్ధం చేసిన బ్యాలెట్ పేపర్లను పంపిస్తారు.

### వార్డు సభ్యులకు 20 గుర్తులు..

వార్డు సభ్యులకు ఎన్నికల సంఘం 20 గుర్తులు కేటాయించింది. నోటాతో కలిపి 21 గుర్తులు ఉంటాయి. ఇందులో గౌను, గ్యాస్ పొయ్యి, స్టూల్, గ్యాస్ సిలిండర్, బీరువా, ఈల, కుండ, డిష్ యాంటినా, గరాటా, మూకుడు. ఐస్ క్రీం, గాజుగ్లాసు, పోస్టుడబ్బా, కవరు, హాకీ కర్ర బంతి, నెక్ టై, కటింగ్ ప్లేయర్, పెట్టె, విద్యుత్తు స్తంభం, కెటిల్, నోటా గుర్తులు ఉన్నాయి. వార్డుసభ్యుల ఎన్ని కల గుర్తులను తెల్లరంగు బ్యాలెట్ పై ముద్రిస్తారు.

### పోటీదారులు నచ్చకపోతే.. నోటాకు అవకాశం...

పోటీదారులెవరూ నచ్చకపోతే నోటాకు ఓటు వేసే వెసులుబాటు కల్పించారు. శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లాగా బ్యాలెట్ యూనిట్లో చివరలో నోటా బటన్ ఉన్నట్లే.. సర్పంచి, వార్డు సభ్యుల బ్యాలెట్ పత్రాలలో చివరన నోటా ముద్రించనున్నారు.

# ప్రత్యర్థులను పోటీ నుంచి తప్పించేందుకు విశ్వప్రయత్నాలు

**చిట్యాల రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త :**

పంచాయతీ ఎన్నికల్లో ఈ సారి అవకాశం వచ్చిందని, పోటీలో ఉండాలనుకుంటున్నానని.. ప్రత్యర్థులను తప్పించేందుకు కొందరు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. సూటిగా మాట్లాడితే వింటే బుజ్జగిస్తున్నారు.. లేదంటే బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇలా పలు ఒత్తిడులు గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొన్నిచోట్ల సర్పంచి, వార్డుల స్థానాల్లో రిజర్వేషన్లు అనుకూలంగా రావడంతో ఎలాగైనా గెలవాలని అభ్యర్థులు తాపత్రయపడుతున్నారు. అందుకే ఆయా స్థానాల్లో గట్టి పోటీ లేకుండా చూసుకుంటున్నారు. వార్డు స్థానాల్లో సైతం పోటీ లేకుండా చూసుకునేందుకు తాయిలాలు, అంతర్గత చర్చలు జరుగుతున్నాయి. తప్పుకుంటే సునాయాసంగా గెలిచే అవకాశాలు లేదా ఏకగ్రీవం అయ్యే అవకాశాలు ఉన్నాయని ఎదుటివారిని ప్రాధేయపడుతూ ఒప్పించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో మద్దతిస్తాం..అండగా ఉంటామని వాగ్దానం సర్పంచి, ఉపసర్పంచిగా బరిలో నిలిచిన వారిని ఈసారి పోటీ నుంచి తప్పుకుంటే భవిష్యత్తులో వచ్చే అవకాశాలకు మద్దతు ఉంటుందని ప్రత్యర్థులు, ఆయా పార్టీల నాయకులు సైతం భరోసా కల్పిస్తున్నారు. ఇప్పుడు తప్పుకుంటే రానున్న ప్రాదేశిక ఎన్నికల్లో గెలిపించేందుకు బాధ్యత తీసుకుంటామని, ఈసారి మాత్రం పోటీ నుంచి తప్పుకోవాలని కోరుతున్నారు. అవసరమైతే డబ్బు ఖర్చు చేస్తామని కొందరు ఒప్పందం చేయించుకుంటున్నారు. నామపత్రాలు దాఖలు చేసిన అభ్యర్థులు, మద్దతుదారులతో కలిసి ఎవరు చెబితే వింటారో అక్కడికి వెళ్లి వారితో మాట్లాడి ఒప్పించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. అధికార పార్టీలో ఎక్కువ మంది పోటీలో ఉండటంతో పోటీ నుంచి తప్పుకుని.. పార్టీ బలపర్చిన అభ్యర్థులకు మద్దతు ఇస్తే నామినేటెడ్ పదవులు ఇస్తామని, పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని నేతలు చెబుతున్నారని తెలుస్తోంది.




# సర్పంచ్ అభ్యర్థిగా తాటి వెంకటేశ్వర్లు నామినేషన్ దాఖలు

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:





చుంచుపల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తాటి వెంకటేశ్వర్లు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా 3 ఇంక్లైన్ నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. వారికి కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ కౌన్సిలర్ ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.

# సెక్యూరిటీ సిబ్బందికి పదవి విరమణ సన్మానం...

రుద్రంపూర్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:



పదవి విరమణ సన్మాన కార్యక్రమం సోమవారం సెక్యూరిటీ డిపార్ట్మెంట్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పదవి విరమణ చేయుచున్న సుబ్బారావు దంపతులను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఫిట్ సెక్రటరీ మోహన్ రెడ్డి , ఐఎన్టీయూసీ నాయకులు జయరాజు జనార్ధన్ లెనిన్ బాబు సంపత్ పి విజయ్ సురేష్ హనుక్ రాజు రమేష్ బాబు బాలాజ త్రిపాటి సుధాకర్ , జమీదార్స్ ఏఐటియుసి నాయకులు మల్లికార్జున్, శ్రీనివాస్ సాయిరాం సెక్యూరిటీ సూపర్వైజర్స్ సెక్యూరిటీ గార్డ్స్ కాలనీ సభ్యులు పాల్గొని ఈ పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఓటర్లకు ఎన్నికల సమాచారం కోసం టీపోల్ యాప్

**చిట్యాల రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త :**

పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు సులభంగా ఎన్నికల సమాచారం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీపోల్ (టీఈ పీవోఎల్ఎల్) మొబైల్ యాప్ ను రూపొందించింది.. ఈ యాప్ ద్వారా జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వివరాలు, ఓటరు స్లిప్పులు, ఎన్నికల నిర్వహణలో ఫిర్యాదు చేయడానికి సాయపడుతుంది. గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోచ్చని అధికారులు సూచిస్తున్నారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించు కోవాలని కోరుతున్నారు. యాప్ పై ఓటర్లకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

# హెచ్.ఐ.వి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**-జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాను హెచ్.ఐ.వి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో యువత పాత్ర కీలకం అని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక ఐ.యం.ఏ హాల్లో జరిగిన కార్యక్రమంలో డియంహెచ్‌వో మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలని, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో రాణించాలన్నారు. హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఏ.ఆర్.టి సిబ్బందిచే సలహాలు తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలిపారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, డాక్టర్ చింత రమేష్‌లు, ప్రోగ్రాం అధికారి విజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెచ్ఐవి టెస్ట్ చేయించుకోవాలని, ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, ఇది సామాజిక అంశం అని ప్రజలందరూ భాగస్వాములై అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలో ఇప్పటి వరకు 9511మందికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించగా 43మందికి ఉన్నట్లు గుర్తించామని 5228మంది గర్భిణీ స్త్రీలను పరీక్షించగా ఆరుగురికి ఉన్నట్లు గుర్తించామని, ముగ్గురు గర్భిణీస్త్రీలకు ప్రసవం చేయడం జరిగిందని, తల్లి, బిడ్డలకు మందులు ఇచ్చామన్నారు. ఎయిడ్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, రంగోలి పోటీలలో విజేతలకు నగదు బహుమతి, సర్టిఫికెట్లు, మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు లక్ష్మీనారాయణ, విజయ్, శ్రావణ్, కొప్పు ప్రసాద్, సారయ్య, కె.వి రాజు, రామకృష్ణ, నీలిమశ్వేత, అశోక్, అర్జున్, మౌనిక, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్1,ప్రభాతవార్త:



ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో మధ్య వర్తిగా సేవలందిస్తున్న చెన్న మల్లారెడ్డిలు అన్నారు. ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సొసైటీలో ఇంకా కొనసాగుతున్న అపోహలు బాధితుల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయని, ప్రతి ఒక్కరు శాస్త్రీయ దృష్టితో సమస్యను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎయిడ్స్ బాధితులకు చట్టపరమైన రక్షణ, ప్రభుత్వ పథకాలు, లీగల్ ఎయిడ్ ద్వారా అందుతున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కృష్ణ, రెడ్డి, భూషణం, సుదర్శన్, ప్రయాణికులు పాల్గొన్నారు.

## ఐఈఎల్‌టిఎస్ కోసం ఉచిత శిక్షణ

మహబూబాబాద్, డిసెంబర్1,ప్రభాతవార్త:

బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఐఈఎల్‌టిఎస్ (ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్) విదేశాలలో ఉన్న అత్యుతన్న విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఇవ్వబడుతున్న అంతర్జాతీయ స్కాలర్‌షిప్‌లు పొందడం లక్ష్యంగా నిర్మాణాత్మక అవగాహన సెషన్లు, ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ ఇంచార్జ్ డైరెక్టర్ ఎం.నర్సింహస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులు అయిన అభ్యర్థులు ఈ నెల 1 నుండి 21వరకు టిజి బి.సి స్టడీసర్కిల్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. పూరినత వివరాలకు 0870-2571192, 040-24071178 నెంబర్‌ను సంప్రదించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు.

## ప్రచార ఖర్చులపై నిరంతర నిఘా

**-ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్‌రావు**

బయ్యారం,డిసెంబర్1,ప్రభాతవార్త:



ఎన్నికల ప్రచారానికి సంబందించి అభ్యర్థుల ఖర్చులపై నిరంతర నిఘా ఉంచాలని ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలో పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14న జరుగనున్న నేపథ్యంలో సోమవారం మండల ఎంపిడివో కార్యాలయంలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపిడివో దీపికతో మాట్లాడుతూ మండలంలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని అభ్యర్థుల వ్యయాలకు సంబందించిన పరిశీలన చేయాలన్నారు. సూపరింటెండెంట్ దైవాదీనం తదితరులు ఉన్నారు.

## బయ్యారంలో అయ్యప్ప పడిపూజ

బయ్యారం,డిసెంబర్1,ప్రభాతవార్త:



బయ్యారం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి పడిపూజ రామగిరి గాంధీ స్వగృహంలో సోమవారం వైభవంగా నిర్వహించారు. గురుస్వామి పూర్ణచందర్ పడిపూజను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. 18మెట్లకు పూజ చేసి పడి వెలిగించారు. అంతకుముందు అయ్యప్పస్వామికి పంచామృతంతో అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో బయ్యారం మండలకేంద్రం మారుమోగింది. ఈ కార్యక్రమంలో స్వాములు మహేందర్, రమేష్‌రెడ్డి, శ్రీను, నాగరాజు, సాయి, సుమన్, నరేష్, వీరన్న, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న నామినేషన్ల పర్వం

గార్ల,డిసెంబర్1,ప్రభాతవార్త:



గార్ల మండలంలో రెండవ విడతలో జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండవ రోజు సోమవారం సర్పంచ్ పదవికి అభ్యర్థుల నామినేషన్‌లు ఊపందుకున్నాయి. మేజర్ గ్రామపంచాయతీ పదవికి సిపిఎం, టిడిపి, బిఆర్ఎస్ పార్టీలు ఉమ్మడిగా బలపర్చిన అభ్యర్థి గంగావత్ భారతిలక్ష్మణ్‌నాయక్ నామినేషన్ వేశారు. బిజెపి పార్టీ బలపర్చిన అజ్మీర సుమలతరాము, స్వతంత్ర అభ్యర్థిగా మొగిలి రేణుక వెంకన్న నామినేషన్ ధాఖలు చేశారు. మద్దివంచ గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి సిపిఐ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా లావుడియా రోజాభీముడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో గంగావత్ లక్ష్మణ్‌నాయక్, శీలంశెట్టి రమేష్, రాధాకృష్ణ, షఫీయుద్దిన్, శ్రీనివాస్‌రావు, సత్యవతి, రామకృష్ణ, ఈశ్వర్‌లింగం, కత్తిసత్యం, రమేష్, యాదగిరి, దరశథ్, శ్రీనివాస్, రమేష్, జనార్ధన్, వీరన్న, వీరభద్రం, కృష్ణయ్య, వెంకన్న, సక్రు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నిర్మూలనలో బాధ్యగా వ్యవహరించాలి

గార్ల,డిసెంబర్1,ప్రభాతవార్త:

ఎయిడ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నిర్మల హైస్కూల్‌లో జరిగిన అవగాహన సదస్సులో నోడల్ అధికారి రాజ్‌కుమార్‌జాదవ్‌తో కలసి మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వ్యక్తుల పట్ల వివక్షత చూపకూడదన్నారు. హెచ్ఐవి సోకడానికి అనైతిక లైంగిక సంబంధాలు, బ్లడ్‌ట్రాన్స్‌ప్లషన్, ఐవి డ్రగ్స్, హోమోసెక్స్, కండోమ్స్ వాడకపోవడం తదితర వాటి వలన ఎయిడ్స్ బారిన పడి ప్రాణాలు కోల్పోవడంతో పాటు కుటుంబం విచ్ఛిన్నం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ మేర్సి, ప్రిన్సిపల్ సిస్టర్ జిన్సి, ప్రోగ్రాం ఆఫీసర్‌లు విజయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, గార్ల వైద్యులు హన్మంతరావు, శివకుమార్, విజయ్‌కుమార్, ఉపాధ్యాయ సంఘం నాయకులు శివనాయక్, వీరునాయక్, రామకృష్ణ, పద్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్1,ప్రభాతవార్త:



ఈ నెల మూడవ తేదీన జిల్లా గిరిజన భవనంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సబిత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దివ్యాంగులు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని దివ్యాంగుల సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక సేవలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## రైల్వే మెగా డిపో తరలింపు ప్రయత్నాలను నిలుపుదల చేయాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్1,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాకు కేటాయించిన రైల్వే మెయింటనెన్స్ డిపోను తరలించే ప్రయత్నాలను నిలుపుదల చేయాలని టిపిజెఎసి జిల్లా కో కన్వీనర్ మామిడాల సత్యనారాయణ, రాష్ట్ర కోకన్వీనర్ మైస శ్రీనివాస్‌లు కోరారు. సోమవారం ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌కు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వెనుకబడిన, గిరిజన జిల్లా అయిన ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ రైల్వే మెగా డిపో ద్వారా ఉపాధి కలుగుతుందన్నారు. మహబూబాబాద్ జిల్లాకు మంజూరైన రైల్వే మెయింటనెన్స్ డిపోను ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పత్రికల ద్వారా తెలుస్తుందని, మహబూబాబాద్‌లోనే రైల్వే డిపో నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జానీ, సోమ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం , అవగాహన ర్యాలీ

**బోనకల్, ప్రభాతవార్త :**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి భారీ ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా వ్యాక్సిన్ లాజిస్టిక్ మేనేజర్ రమణ మాట్లాడుతూ... ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని, ఈ వ్యాధి వ్యాప్తి, నివారణ పద్ధతులు చికిత్స లభ్యత గురించి వివరించారు. సరైన అవగాహన ద్వారానే ఎయిడ్స్ ను నియంత్రించవచ్చని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్




డాక్టర్ శ్రావంతిసూపర్‌వైజర్లు దానయ్య, స్వర్ణమూర్త, శోభ. ఫార్మా సిస్టర్ పద్మలత సిబ్బందిమిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్‌లుఏఎన్ఎంలు ఆగ్జిలరీ నర్సింగ్ మిడ్‌వైఫ్లు చురుకుగా పాల్గొన్నారు.

## మధిర పాత శ్మశానవాటిక దృష్టి సారించండి

**మధిర డిసెంబర్ 1 ప్రభాతవార్త**

మధిర హరిజన కాలనీకి చెందిన పాత శ్మశానవాటిక దశాబ్దకాలంగా పూర్తిగా నిరక్ష్యాన్లికి గురై పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు పెరిగి అడవిలా తయారైందని దీనిపై దృష్టి సారించి శుభ్రం చేయించాలని కోరుతూ సోమవారం కాలనీవాసులు కమిషనర్ అరిగేల సంపత్ కుమార్ కు తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా కాలనీకి చెందిన పెద్దలు యువకులు మాట్లాడుతూ, మధిర గ్రామానికి తొలి స్మశాన వాటికగా ఉన్న స్థలంలో కొన్నేళ్లుగా ఇటువంటి పరిశుభ్రత చర్యలు చేపట్టకపోవడంతో మా ప్రాంతం ఉపయోగానికి వీలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఈ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు చేసుకునేందుకు అడ్డాగా చేసుకొని కొంతమంది వ్యవహరిస్తున్న తీరు తమ



మనోభావాలకు ఆందోళన కలిగించే విధంగా మారిందని అన్నారు. పరిస్థితిని స్వయంగా కాలనీ ప్రజలు పరిశీలించి గుర్తించిన సమస్యలన్నింటిని మధిర మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని పాత కొత్త శ్మశానవాటికలను తక్షణమే శుభ్రపరచి ప్రజల వినియోగానికి అనుగుణంగా అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమం లో శీది పెద్దలు, మరియు యువకులు పాల్గొన్నారు,

## పంచాయతీ ఎన్నికలు ప్రశాంతతకై పటిష్ట చర్యలు

**మధిర డిసెంబర్ 1 ప్రభాతవార్త**

గ్రామాలలో కొనసాగుతున్న పంచాయతీ ఎన్నికల ప్రక్రియ నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు మధిర రూరల్ సీఐ డి మధు తెలిపారు. సోమవారం మధిర రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై లక్షీ ్రీ భార్గవి తో కలిసి పరిధిలోని గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 31 మందితో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్వహణ వలన ఎన్నికల ప్రచారానికి ఆటంకం ఓటర్లను ప్రభావితం చేసేందుకు దోహదపడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ప్రత్యేకించి ప్రశాంత వాతావరణము నకు ఇబ్బందులు తలెత్తే అవకాశం నేపథ్యంలో అనుమతి లేని మద్యం విక్రయాలను చేపట్టరాదని హెచ్చరించారు. పంచాయతీ



ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎలాంటి అవాంఛనీయసంఘటన జరగకుండా పోలీస్ పెట్రోలింగ్ తో పాటు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న 31 మంది దుకాణ యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించి, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.

## రిటర్నింగ్ఆఫీసర్లు బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వహించాలి

**.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికలలో రిటర్నింగ్ ఆఫీసర్లు నిష్పక్షపాతంగా, పార దర్శకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఫేస్2 రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని రిటర్నింగ్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు రిటర్నింగ్ ఆఫీసర్ కు పూర్తి బాధ్యత ఉంటుందని, అభ్యర్థి రోజు వారి ఎన్నికల ఖర్చు వివరాలను తనిఖీ చేయడం, వివరాలు ఇవ్వడంలో విఫలమైతే వారికి నోటీసులు జారీ చేసే అధికారం, మండల కేంద్రం నుండి పోలింగ్ మెటీరియల్ సర్పంచ్, వార్డు పోలింగ్ కేంద్రానికి, పి ఓ కి అందచేయాలని మీకు సంబంధించిన గ్రామపంచాయతీలో పోలింగ్ స్టేషన్ ఏర్పాట్లు మరియు ఇతర పోలింగ్ ఏర్పాట్లు పరిశీలించాలని, ఓటర్లకు బిఎల్ఓ ద్వారా ఫోటో ఓటర్ స్లిప్స్ పంపిణీ చేయాలని, పోలింగ్ సిబ్బందిని పోలింగ్ స్టేషన్ కు పంపించడం సామాగ్రి సరఫరా, పోలింగ్స మర్థవంతంగా పర్యవేక్షి ంచడం, పైఅధికారులకు నివేదికలు పంపించాలని, పోలింగ్ జరిగేటప్పుడు ఏదైనా అనుకోని సమస్య ఎదురైతే వాటిని పరిష్కరించాలని కౌంటింగ్ ప్రదేశం, పోలీస్ సిబ్బంది, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు, ఫలితాలు ప్రకటించుట, ఉప సర్పంచ్ ఎన్నిక, ధ్రువపత్రాల పంపిణీ, వ్యయాన్ని పర్యవేక్షి ంచటం, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ సంబంధిత విధులు రిటర్నింగ్ ఆఫీసర్లు సమర్థవంతంగా నిర్వహించాలని పూర్తిగా చెక్ లిస్ట్ ప్రకారం బాధ్యతలు నిర్వహించాలని, ఎలాంటి పొరపాటు జరిగినచో ఎన్నికలపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని కోల్పోవడం జరుగుతుందని, ప్రజాస్వామ్య బద్ధంగా, బాధ్యతయుతముగా ఎన్నికల విధులు నిర్వహించి సూర్యాపేట జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేయడం మీ అందరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, డీఎఫ్ఓ సతీష్, ట్రైనర్లు రమేష్, వెంకటేశ్వర్లు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి కోసం సేవాభిలాషి అభ్యర్థి పులిచెర్ల ప్రభు

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 01 (ప్రభాత వార్త)**

జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పులిచర్ల ప్రభు గత నెల 29వ తేదీన నామినేషన్ దాఖలు చేయగా, బీఆర్ఎస్ పార్టీ ఆయనను అధికారికంగా బలపరచింది. పులిచెర్ల ప్రభు విద్యార్థి దశ నుంచే ఉద్యమ కాలం వరకు పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని ప్రజా ఉద్యమాల్లో గుర్తింపు పొందారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయడంలో తన వంతు పాత్ర పోషించానని ప్రభు తెలిపారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామ ప్రజల హక్కుల కోసం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిని లక్ష ్యంగా తీసుకునిఅర్వపల్లి గ్రామంలో బస్టాండ్ నిర్మాణం, ప్రయాణికులకు మరుగుదొడ్లు, దేవాలయం నుండి దర్గా వరకు సీసీ రోడ్లు, క్రీడా మైదానం, నిరుపేదల కోసం కల్యాణ మండపం వంటి అవసరమైన మౌలిక వసతుల కల్పన నా ప్రాథమిక లక్ష ్యం. అదేవిధంగా అనాథ వృద్ధులు, పేద విద్యార్థులకు నా తండ్రి జ్ఞాపకార్థం వ్యక్తిగత సహాయం అందిస్తాను" అని ప్రభు హామీ ఇచ్చారు."నేను మీ ఇంటి బిడ్డను.. బడుగు, బలహీన వర్గాల బిడ్డను. మీరు ఆశీర్వదిస్తే, మీ సేవకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను. భారీ మెజారిటీతో గెలిపించి అర్వపల్లిని ఆదర్శ గ్రామంగా మారుస్తాం" అని ప్రభు గ్రామ ప్రజలను కోరారు. గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో ప్రభుకు మద్దతు తెలియజేస్తున్నారు

## ముమ్మరంగా రెండో రోజు కొనసాగుతున్న నామినేషన్లు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్1, ప్రభాత వార్త:**

మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రెండో రోజు నామినేషన్లు ముమ్మరంగా కొనసాగాయి. కాగా నామినేషన్ లో దాఖలు చేయడానికి అభ్యర్థులు తమ క్యాడర్ సభ్యులతో కలిసి ర్యాలీగా కలిసి నామినేషన్స్ సెంటర్ కి బయలుదేరి వెళ్లి నామినేషన్లను దాఖలు చేశారు.




## ముదిగొండ జెడ్పీ హైస్కూల్‌లో బాలికల అవగాహన కార్యక్రమం

**ముదిగొండ ప్రభాతవార్త.**



ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మురళి బాలికలకు పలు సూచనలు చేస్తూ మాట్లాడారు. సమాజం పట్ల బాలికలు ఎల్లప్పుడూ అవగాహనతో ఉండాలని, అపరిచిత వ్యక్తులతో వ్యవహరించే సమయంలో అప్రమత్తత అవసరమని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పే సూచనలను పాటిస్తూ, చదువుపై దృష్టి సారిస్తేనే ఉన్నత స్థాయికి ఎదగగలమని సీఐ మురళి అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ హరిత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి పాల్గొన్నారు.

## భరత్ లో ఎయిడ్స్ పై అవగాహన

**మధిర డిసెంబర్ 1 ప్రభాతవార్త**



ప్రపంచ ఎయిడ్స్ డే ను పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని భరత్ టెక్నో స్కూల్ లో అవగాహన సదస్సులు నిర్వహించారు. విద్యాసంస్థల డైరెక్టర్ కరస్పాండెంట్ శీలం విద్యాలయ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న నిర్వహించే ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్/హెచ్ఐవి పై సమాజంలో అవగాహన పెంపొందించడం చాలా అవసరం అన్నారు. ఎయిడ్స్ ఒక పెద్ద ఆరోగ్య సమస్య అయినప్పటికీ, సరైన సమాచారం, ముందస్తు జాగ్రత్తలు, సమయానికి చికిత్స ద్వారా దీన్ని నియంత్రించడం పూర్తిగా సాధ్యమే అన్నారు. ఎయిడ్స్ గురించి సమాజంలో ఇంకా అనేక అపోహలు ఉన్నాయనీ. అవగాహన లోపమే వాటికి కారణం అన్నారు. ప్రజలకు స్పష్టమైన, శాస్త్రీయమైన సమాచారాన్ని చేరవేయడం మనందరి బాధ్యతగా పాటుపడాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమములో హెచ్ఎం జింకల కోటేశ్వరరావు ఇన్చార్జి కటికల రవీందర్ రెడ్డి, టి ఉమా, ఇన్చార్జి బెల్లంకొండ స్రవంతి, ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నవంబర్ నెల 2.17 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి వివరాలు

**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 1, ప్రభాతవార్త :**



ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో నవంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం వి.కృష్ణయ్య తెలిపారు. నవంబర్2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 5.00 లక్షల టన్నులకు గాను 2.17 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 43 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 0.18 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.85 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.24, ఇల్లందు ఏరియా లో మొత్తం 2.27 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. నవంబర్ నెలలో 05 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేట0చిన వార్షిక బొగ్గు లక్ష ్యం 28.83 లక్షల టన్నులకు గాను 12.29 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 57 !! ఉన్నాము. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు మరియు ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు.

## గుండెపుడిలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ కుటుంబాలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 1:**



మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుకూరి సుమంత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. గ్రామ పెద్దలు కాళ్లూరి వెంకటేశ్వరావు, కొమ్మినేని కృష్ణమూర్తి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు గాదె కృష్ణయ్య వారికి పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తుండటంతో ప్రజలు పార్టీ పట్ల ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. పేదలకు ఉచిత కరెంటు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు, రైతాంగానికి రుణమాఫీ, వరి పంటకు బోనస్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కళ్యాణపు నరేష్, జవ్వాది వీరయ్య, గోగుల వెంకటేశ్వర్లు, ఆనంగంటి ధనమయ్య, చింతకాయల శ్రీను, గాదె సురేష్, బోడ హరి బాబు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లి ఆలయంలో అయ్యప్పల ఇరుముడి పూజ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 1:**



మండల పరిధిలోని శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయంలో హరిహరసుతుడు అయ్యప్ప స్వామి మాలదారుల ఇరుముడి పూజ మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. గురుస్వామి నేరెళ్ళకుంట శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో అయ్యప్పల ఇరుముడి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. 12 మంది అయ్యప్ప స్వామి మాలదారులు దీక్ష అనంతరం ఇరుముడితో అయ్యప్ప స్వామి దైవ సన్నిధికి శబరిమలై బయలుదేరి వెళ్లారు. అయ్యప్ప స్వామి మాలధారుల ఇరుముడి ప్రత్యేక కార్యక్రమానికి మాలధారుల కుటుంబ సభ్యులు, బంధువులు, భక్తులు మైసమ్మ తల్లి ఆలయం వద్దకు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇరుముడి కార్యక్రమంలో మద్దినేని చౌదరి స్వామి, మిరియాల జగదీష్ స్వామి, మద్దిబోయిన విజయ్ స్వామి, సాయి స్వామి, పోతిని శ్రీను స్వామి, బోరం ఉమశ్రీ, సోడెం నవీన్ స్వామి, నరేష్ స్వామి, నిమ్మటూరి రామకృష్ణ స్వామి, కొండా సందీప్ స్వామి, చెరుకుమల్లి రాజేశ్వరరావు స్వామి, ప్రేమ్ సాగర్ స్వామి ఉన్నారు.

# మహిళా రైతు... కష్టజీవి "కృష్ణవేణి"..

**వ్యవసాయం అంటే ఆమెకు ఎంతో ఉత్సాహం..**

**ఎంత కష్టమైనా పంట పండించాలంటోంది ..**

**పంట చేలో పరుగులు పెట్టి పనిచేస్తోంది**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 1:**

ఒకప్పుడు మహిళలు వంటింటికే పరిమితం అయ్యేవారు.. ఇప్పుడు అన్ని రంగాల్లో స్త్రీలు ముందు వరసన ఉంటున్నారు. పురుషులతో పోటీపడుతూ అన్నింటా వారే సత్తా చాటుతున్నారు. వ్యవసాయ రంగంలో కూడా మహిళలు కీలక పాత్ర వ్యవహరిస్తున్నారు. జూలూరుపాడు గ్రామం ఎస్సీ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన కొలికపోగు కృష్ణవేణి అనే మహిళా రైతుకు వ్యవసాయం అంటే ఎంతో ఉత్సాహం. చిన్నతనంలోనే ఆమెకు వివాహం జరగటం, కొడుకు మూడేళ్ల వయసులోనే భర్త దూరం చేయడంతో ఆమె జీవన ప్రయాణం కష్టాన పడింది. పుట్టిన ఊరు జూలూరుపాడులోనే ఉంటూ కొడుకు సాయి వంశీని డిగ్రీ వరకు చదివించి పెద్ద చేసింది. కానీ బతుకు పోరాటంలో వ్యవసాయం వైపే ఆమె మొగ్గు చూపింది. ఆమె కొన్నేళ్లుగా వ్యవసాయం మీద ఇష్టంతో కష్టపడి పంటలు పండిస్తోంది. పొలంలో అవసరమైన కష్టమైన అన్ని పనులను సైతం ఆమె పరుగులు పెట్టి చేస్తోంది. ఆమెకు సొంతంగా ఉన్న ఎకరం భూమితో పాటు కౌలు భూమిని కూడా సాగు చేస్తోంది. పత్తి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలను కృష్ణవేణి సాగు చేస్తుంది. దుక్కులు మొదలుకొని విత్తనం భూమిలో నాటిన నాటి నుంచి ఆమె పొలంలోనే శ్రమిస్తుంది. పార



చేతపట్టి నీటి మడులు కట్టి పంటకి తడులు పెడుతుంది. వీపుకు ట్యాంక్ కట్టుకొని పంటలకు తానే స్వయంగా రసాయన మందులు పిచికారీ చేస్తుంది. పంట పండించడంలో ఆమె మెళుకువలు తెలుసుకొని సాగుపై పట్టు సాధించింది. పురుషులతో సమానంగా కష్టపడి పంటలు పండిస్తోంది. వ్యవసాయం పట్ల మక్కువ, కష్టపడేతత్వం కలిగిన మహిళా రైతు కృష్ణవేణికి ప్రభుత్వ ప్రోత్సాహం లభిస్తే మహిళా లోకానికి ఆదర్శనీయంగా నిలుస్తుందని చెప్పవచ్చు.



## చంద్రుగొండ మండలంలో రెండో రోజు 150 నామినేషన్లు దాఖలు

**జిల్లా ఎన్నికల సహాయ అధికారి బయ్యారపు అశోక్**

**చంద్రుగొండ ప్రభాతవార్త**



రెండో విడత నామినేషన్ల స్వీకరణలో భాగంగా సోమవారం రెండో రోజు చంద్రుగొండ మండల వ్యాప్తంగా 150 నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల సహాయ అధికారి బయ్యారపు అశోక్ తెలిపారు.. పంచాయతీల వారీగా బెండలపాడు సర్పంచ్ అభ్యర్థులుగా ముగ్గురు, వార్డు సభ్యులుగా ఏడుగురు, చంద్రుగొండ సర్పంచ్ అభ్యర్థులుగా ఇద్దరు వార్డు సభ్యులుగా ఆరుగురు, దామరచర్ల సర్పంచ్ అభ్యర్థులుగా ఒకటి, వార్డు సభ్యులుగా రెండు, గానుగుపాడు సర్పంచ్ అభ్యర్థిగా 1, మద్దుకూరు సర్పంచ్ అభ్యర్థులుగా నలుగురు, వార్డు సభ్యులుగా పది, మంగయ్య బంజర సర్పంచ్ అభ్యర్థులుగా ఐదుగురు, వార్డు సభ్యులుగా 10, పోకలగూడెం సర్పంచ్ అభ్యర్థులుగా ఇద్దరు, వార్డు సభ్యులుగా తొమ్మిది, రావికంపాడు సర్పంచ్ అభ్యర్థులుగా ముగ్గురు, వార్డు సభ్యులుగా 17, సీతాయిగూడెం సర్పంచ్ అభ్యర్థులుగా నలుగురు, వార్డు సభ్యులుగా నలుగురు, తిప్పనపల్లి సర్పంచ్ అభ్యర్థులుగా ఒకరు, వార్డు సభ్యులుగా 22, తుంగారం సర్పంచ్ అభ్యర్థులుగా ఐదుగురు, వార్డు సభ్యులు 25, వెంకటతండా సర్పంచ్ అభ్యర్థులుగా నలుగురు, నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు.

## మద్యం పై మాట మార్చిన రేవంత్ రెడ్డి

**కార్పొరేషన్ ముసుగులో కాసుల వేటనా...!!**

**కార్పొరేషన్ పుణ్యాన రోడ్డు ఎక్కిన వైన్స్**

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

కొత్తగూడెం కార్పొరేషన్ వల్ల అభివృద్ధి ఏమో కానీ మద్యం దుకాణాల షాపులు పెరిగాయని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు.సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయితీలను కార్పొరేషన్ పరిధిలో కలిపితే అభివృద్ధి జరుగుతుంది అనుకుంటే, అలా కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో మద్యం ఏరులై పారేలా చేశారని గతంలో మండలం మొత్తం కలిపి రెండు వైన్ షాపులు ఉంటే కార్పొరేషన్ పుణ్యమంటూ ఇప్పుడు వైన్ షాపులు నాలుగుకు చేరుకున్నాయన్నారు. ఒక దుకాణం మరీ దారుణంగా కాలేజీకి కూతవేటున ఏర్పాటు చేశారని ఇది సరైంది కాదన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బెల్ట్ షాపులను తొలగిస్తామని,మద్యం అమ్మకాల పాలసీని మారుస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజాన్ని మోసం చేశాడని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మద్యం అమ్మకాలపై అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పై తీవ్ర విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి తాను సైతం అదే పంథాలో నడుస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.అప్పటి సీఎం కెసిఆర్ హయాంలో 75 వేల కోట్ల మద్యం అమ్మకాలు మొదటి నాలుగు సంవత్సరాలలో జరిపితే మొదటి రెండు సంవత్సరాలలోనే 71 వేల కోట్ల మద్యం అమ్మకాలను జరిపి ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కొత్త రికార్డు సృష్టించారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి అభివృద్ధి జరగకపోగా మద్యం అమ్మకాల్లో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉందని,ప్రభుత్వం వెంటనే స్పందించి మద్యం అమ్మకాలపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, వినయ్, గజ్జెల శంకర్, చందు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడాకారుడిని పరామర్శించిన రజాక్

**రుద్రంపూర్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలలో సింగరేణి జట్టు కబడ్డీ కెప్టెన్ కొండ కార్తీక్ ఆటలో భాగంగా గాయపడటంతో సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నాడు వారిని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పరామర్శించారు. ఆయనతో పాటు కోఆర్డినేటర్



భీముడు, నాయకులు, క్రీడాకారులు సిహెచ్ సాగర్, ఎం కొమురయ్య, పోశం శ్రీనివాస్, షేక్ గులాం గౌస్, భరత్, పాల్గొని, కొండ కార్తీక్ కు మంచి చికిత్స అందించాలని సీఎంఓ కిరణ్ రాజ్ కుమార్ ను కలిసి కార్తీక్ ను శ్రీ రాంపూర్ కు పంపే విధంగా ఆంబులెన్స్ ఏర్పాటు చేయమని చెప్పగానే వారు స్పందించి అంబులెన్స్ ఏర్పాటు చేయడమైనది, దానికి గాను సీ.ఎం.ఓ.కు క్రీడాకారులందరూ కృతజ్ఞతలు తెలియజేశారు,కార్తీక్ త్వరగా కోలుకోవాలని వారికి ధైర్యం చెప్పి శ్రీరాంపూర్ కీ పంపించడం జరిగింది.






# డిసిసి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన నూతి సత్యనారాయణ గౌడ్

## కార్యక్రమానికి హాజరైన మంత్రులు

ఖమ్మం డిసెంబర్ 1, ప్రభాత వార్త:

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిలుగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రసంగించారు. కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ



జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన నూతి సత్యనారాయణ గౌడ్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ సభ్యులు మట్టా రాగమయి, వైరామాలోత్ రాందాస్ నాయక్, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు దీపక్ చౌదరి, మహ్మద్ జావేద్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీ ·నారాయణ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, చేనేత, హస్తకళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, నగర మేయర్ పి .నీరజ, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్ , బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, రాపర్తి శరత్, కమర్థపు మురళి, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ సభ్యులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ బేగ్ జిల్లా లోని బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడాలి

## జిల్లా ఆసుపత్రి సూపరిడెంటెండెంట్ డాక్టర్ నరేందర్

ఖమ్మం వైద్య విభాగం, డిసెంబర్ 1(ప్రభాత వార్త)



ఎయిడ్స్ బాధితులు క్రమం తప్పకుండ మందులు వాడుతూ సరైన పోషకాహారం తీసుకువాలని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. నరేందర్ అన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగాతెలుగు స్టేట్ ఎడ్యూకే కంట్రోల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశానుసారం జిల్లాఅనుపతి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ నరేందర్ అర్యక్షతన (ప్రపంచ ఎయిడ్స్ ఏఆర్పీ సెంటర్ నందు హెచ్ ఐ వి / ఎయిడ్స్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ మాట్లాడుతూ.. ఏ ఆర్ టిమందులు వాడుతున్న అందరు ప్రతినెలా క్రమం తప్పకుండా మందులు వాడుతూ పోషకహారంతీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా క్రమం తప్పకుండా ఏఆర్పీ మందులు వాడుతున్న వారికీబహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమలో భాగంగా ఆర్ ఎం ఓ డాక్టర్ రాంబాబు నోడల్ ఆఫీసర్ డాక్టర్ సురేందర్, డిజిఎం సయ్యద్, మదూరి, ఎఆర్పీ వైద్యులు డాక్టర్ వి మోహన్‌రావు, డాక్టర్ లక్ష్మణ్ రావు, డాక్టర్ జయకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు హార్వెస్ట్ విద్యార్థి ఎంపిక

## విద్యార్థి మణికంఠను అభినందించిన కరస్పాండెంట్ రవిమారుత్

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 1, ప్రభాత వార్త:



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన అండర్ 19 రాష్ట్ర స్థాయి బాలుర క్రికెట్ పోటీలలో ఖమ్మం జిల్లా జట్టులో పాల్గొన్న తమ విద్యార్థి పి.మణికంఠ ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా, కళాశాల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్.పార్వతీ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి. మణికంఠ రాజస్థాన్ రాష్ట్రంలో జరగబోయే అండర్ 19 జాతీయ బాలుర క్రికెట్ పోటీలలో కూడా మంచి ప్రతిభను కనబరచి, కళాశాలకు, జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.

# జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు కృష్ణవేణి విద్యార్థిని ఎంపిక

## హర్షం వ్యక్తం చేసిన యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 1, ప్రభాత వార్త :



నల్గొండ జిల్లా లో అండర్ 17 స్టేట్ లెవెల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన బాస్కెట్ బాల్ అండ్ నెట్ బాల్ టోర్నమెంటల్స్ లో ఖమ్మం జిల్లా బాలికల జట్టు నెట్ బాల్ ప్రధమ స్థానం సాధించి మెడల్ అందుకోవడం జరిగింది. అంతే కాకుండా 2026 జనవరిలో ఛతీస్ ఘడ్ లో జరిగే బాస్కెట్ బాల్ టోర్నమెంట్ కు ఖమ్మం కృష్ణవేణి జూనియర్ కాలేజీ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విద్యార్థిని పిట్టల అఖిల ఎంపిక కావడం పట్ల కృష్ణవేణి జూనియర్ కళాశాల చైర్మన్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు, గొల్లపూడి జగదీశ్, ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య అధ్యాపకుల బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాలచైర్మన్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు (వై వి) మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడాల్లో ను మంచి ప్రతిభ కనపరచడం వల్ల మరింత ఉన్నత శిఖరాలను చేరుకు నేందుకు అవకాశం ఉంటుందన్నారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థి అఖిల జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షదాయకం అన్నారు .


# పార్లమెంటుకు కుక్కని తీసుకువచ్చిన ఎంపీ రేణుక చౌదరి

## రేణుక చౌదరి తీరుపై విమర్శలు

ఖమ్మం డిసెంబర్ 1, ప్రభాత వార్త:

పార్లమెంటులోని శీతాకాల సమావేశాల తొలి రోజున సోమవారం ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి పెంపుడును ఆమె కారులో తీసుకొని పార్లమెంటు ప్రాంగణానికి వచ్చారు. ఈ సంఘటనను చూసి మీడియా, రాజకీయ వర్గాలో తీవ్ర స్థాయిలో చర్చి అంశంగా మారింది. ఆమె చెబుతున్న తమ వాదన ప్రకారం..పార్లమెంట్‌కు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. (కారు-స్కూటర్ ఢీకొనడం చూశారట). ఆ ప్రమాద స్థలానికి దగ్గరలో వీధి కుక్కపిల్ల ఉండడం తిరుగుతూ కనిపించిందంట, దాని బారిన తన పెంపుడు కుక్క ప్రమాదంలో పడే అవకాశాన్ని ఉందని అందుకే తన కుక్కను కారు లోపలకి తీసుకున్నట్టు ఆమె చెప్పారు. "కుక్కపిల్ల సమస్యే కాదు నిజంగా 'కరిచేవాళ్లు' పార్లమెంట్ లోనే ఉన్నారు" అని, ప్రభుత్వం మీద విమర్శలు చేశారు. పార్లమెంట్‌లో కుక్కతో రావడంపై ఎలాంటి చట్టం లేదా స్పష్టమైన నిబంధన ఉందా?" అని. ఆమె వ్యాఖ్యానించారు. అది వాహనంలో మాత్రమే ఉంది, పబ్లిక్ ప్రాంగణం లో జనం మధ్యలో లేదని చెప్పారు. ఎంపీ రేణుక చౌదరి తన పెంపుడు కుక్కను పార్లమెంటుకు తీసుకురావడం పట్ల తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.





# బెల్ట్ షాపులపై టాస్క్ ఫోర్స్ బృందాలు దాడులు

## ఏసీపీ టాస్క్ ఫోర్స్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని పలు గ్రామాలలో టాస్క్ ఫోర్స్ బృందాలు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కొణిజర్ల, రఘునాదపాలెం, చింతకాని, జులీ బంజారాలోని వివిధ ప్రదేశాలలో బెల్టు దుకాణాలపై ప్రత్యేక దాడి నిర్వహించి 35 వేల రూపాయల విలువ గల ।లీనీలి మద్యం సుమారు 30 లీటర్లు, 8.4 లీటర్ల బీర్లను స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత పోలీస్ స్టేషన్లకు అప్పగించి నట్లు తెలిపారు.

# నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య

కొత్తగూడెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికలు-2025 నామినేషన్ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య జిల్లాలో పర్యటించారు. జిల్లాలోని ములకలపల్లి మండలంలోని సీతారాంపురం, పూసుగూడెం, ములకలపల్లి, జగన్నాధపురం, మాదారం, కమలాపురం, ముకమామిడి, సీతాయిగూడెం గ్రామాలు, అలాగే అన్నపురెడ్డిపల్లి మండలంలోని నరసాపురం, అన్నపురెడ్డిపల్లి, పెద్దిరెడ్డిగూడెం, పెంట్లం, గుంపిన, మర్రిగూడెం, ఊటపల్లి, తొట్టిపంపు, భీమినగూడెం గ్రామపంచాయతీలను సందర్శించారు. ప్రతీ నామినేషన్ కేంద్రంలో జరుగుతున్న ప్రక్రియ, ప్రజల రద్దీ, భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఆమె, అధికారులు నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు, ఎంపీవోలు పాల్గొన్నారు.



# ఎన్నికల కోడ్ ఉండగా సీఎం ఎట్లా పర్యటిస్తారు

**సీఎం ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లు కాదా**

**పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**



మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 01:

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉండగా జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలా పర్యటిస్తారని, ఇది కోడ్ ఉల్లంఘన కాదా అని,ఎన్నికల కోడ్ ఉండగా ప్రభుత్వ సొమ్ముతో పర్యటన చేయడం దుర్మార్గం అని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాలు ముఖ్యమంత్రి పర్యటన ను ఆపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ ఉండగా ప్రభుత్వ సొమ్ముతో పర్యటన చేయడం దుర్మార్గం అని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు వస్తే మంత్రులకు, ముఖ్యమంత్రికి భయం అవుతుందన్నారు.మున్సిపాలిటీలో పర్యటన పేరు తో గ్రామీణ ఓటర్లను సభకు తరలిస్తున్నారు..జిల్లాలో ఉన్న ఎన్నికల అధికారులు, గ్రామీణ ప్రాంతాల నుంచి జనం తరలించడాన్ని అడ్డుకోవాలి.. ఇందిరమ్మ చీరలు కట్టుకొని ఓట్లు వేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చినా ఎన్నికల సంఘం పట్టించుకోలేదన్నారు. ఏ ఎన్నిక ఓడిపోయినా ముఖ్యమంత్రి పదవి పోతుందన్న భయం లో రేవంత్ రెడ్డి ఉన్నాడని అన్నారు. సీఎం పర్యటనపై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని అయన తెలిపారు.

---

ఆంధ్ర నుండి చత్తీస్గఢ్ కు లారీలో తరలిస్తున్న

# రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

**బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులతో పరిశీలించిన పోలీసులు**



చంద్రుగొండ ప్రభాతవార్త

ఆంధ్ర నుండి తెలంగాణ మీదుగా చతిస్గడ్ రాష్ట్రానికి భారీ వాహనాలలో రేషన్ తరలిస్తున్న లారీని సోమవారం చంద్రుగొండ పోలీసులు పక్క సమాచారంతో స్థానిక పోలీస్ స్టేషన్ ముందు కాపు కాసి పట్టుకున్నారు లారీని స్టేషన్కు తరలించి సివిల్ సప్లై అధికారులతో బియ్యాన్ని పరిశీలించగా అవి ఆంధ్రాలోనే ఓ రైస్ మిల్లులో నుండి మామూలు రైస్ బస్తాలను ఒక లేయర్ గా వేసి అడుగు భాగంలో 300 కింటాలకి పైగా రేషన్ బియ్యాన్ని లోడ్ చేయగా ముందుగా లారీ వెనక భాగంలో బియ్యాన్ని పరిశీలించిన సివిల్ సప్లై అధికారులు అవి మామూలు రైస్ మిల్లు వద్ద నుండి తరలిస్తున్నట్టు ఉంది అంటూ పత్రిక మిత్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు అనంతరం బిల్లులు క్షుణ్ణంగా పరిశీలించడంతోపాటు ఓనర్ ఫోన్ కలవకపోవడంతో అనుమానం వచ్చిన అధికారులు మళ్లీ లారీలో క్షుణ్ణంగా పరిశీలించి అడుగు భాగంలో ఉన్న బస్తాలు పరిశీలించగా అవి రీసెంట్ బియ్యంగా బయటపడడంతో ఒక్కసారిగా పోలీసులు సివిల్ సప్లై అధికారులు అవాక్కైనారు ఈ రవాణా చూస్తే అచ్చం సినిమా ని తలపిస్తున్నట్లు ఉండడంతో పోలీసులు చేస్తే మరికొన్ని బయట పడే అవకాశాలు ఉన్నాయంటూ డిఎస్పి అబ్దుల్ రెహమాన్ పూర్తిస్థాయి ఇన్వెస్ట్ గేషన్ చేయనున్నట్లు పోలీసులు చెప్పుకొస్తున్నారు సివిల్ సప్లై అధికారుల మాత్రం ప్రస్తుతం 300 కింటాలతో రేషన్ బియ్యం తో వస్తున్న లారీని స్థానిక పోలీసులు అదుపులో ఉందన్నారు అందులో ఉన్న రైసు రేషన్ బియ్యం గా గుర్తించామన్నారు ప్రస్తుతానికి మాకు ఇంకా అప్పజెప్పలేదుఅందుకే మీడియాకి చెప్పలేకపో తున్నాము అన్నారు పూర్తి వివరాలతో త్వరలోనే మీడియా ముందు వివరాలు వెల్లడిస్తామని స్థానిక ఎస్సై శివరామ కృష్ణ చెప్పుకొస్తున్నారు చూడాల మరి ....పోలీసుల ఇన్వెస్టిగేషన్ లో అక్రమ రేషన్ దందా ఎందరో మరి వేచి చూద్దాం

---

# అందరు ఎయిడ్స్ పై అవగాహనా కలిగి ఉండాలి

**జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం**




కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

అందరు ఎయిడ్స్ పై అవగాహనా కలిగి ఉండాలని, వివాహానికి ముందు జాతకాలు కాదని, హెచ్ఐవీ స్థితిని తెలుసుకోవడం ఎంతగానో అవసరమని జిల్లా వైద్య అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ... హెచ్ఐవీ వంటి హెపటైటిస్‌బి, హెపటైటిస్‌సి కూడా రక్తం ద్వారా వ్యాపించే వ్యాధులేనని, యువతలో డ్రగ్స్ వాడకం పెరగడం ఆందోళనకారణమని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ హెచ్ఐవీ స్థితిని తెలుసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. అడిషనల్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెందు రాజమల్లు మాట్లాడుతూ... ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ప్రతి వ్యక్తికి తప్పనిసరి అని,"ఎవరి హెల్త్ వారు" అన్న భావనతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు. అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సైదులు మాట్లాడుతూ... విద్యార్థుల్లో మొబైల్ ఫోన్ వినియోగం అధికంగా ఉన్న తరుణంలో, హెచ్ఐవీపై సరైన అవగాహన కలిగి చదువులో ఉన్నతస్థాయికి చేరాలని సూచించారు. ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ... హెచ్ఐవీ సోకి చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవలు, అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సురక్షి త లైంగిక సంబంధాలు, సురక్షి త రక్త మార్పిడి, ఒకరు వాడిన సూదులు/సిరంజీలను మరొకరు వాడకూడదని, టాటూలు వేయించు కోవడంలో జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. హెచ్ఐవీ అంటుకునే వ్యాధి కాదని, ఇది అంటించుకునే వ్యాధి అని అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ 20 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. అదేవిధంగా అవగాహన బృందం తమ ప్రదర్శనతో ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ నియంత్రణ కార్యకలాపాల్లో సేవలందించిన వారికి మెమెంటోలు ప్రదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్, టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ పుల్లారెడ్డి, ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ మధువరన్, వైద్య సిబ్బంది, కాలేజీ సిబ్బంది, కళాజాతర బృందం పాల్గొన్నారు.

---




# అంబేద్కర్ పార్కును గురుకుల విద్యార్థినులు సందర్శన

**మణుగూరు ఏరియాలో విద్యార్థినుల గార్డెన్ క్షేత్ర పర్యటన**

మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 01:



మణుగూరులోని పీఎం శ్రీ టీజీటీడబ్ల్యూయూఆర్ జేసీ (బాలికల) గురుకుల పాఠశాల విద్యార్థినులు గార్డెన్ ట్రిప్ లో భాగంగా సోమవారం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ పార్కు సందర్శించి సందడి చేశారు. సుమారు 580 మంది విద్యార్థినులు పార్కులో పర్యటించి అక్కడ



అందుబాటులో ఉన్న వసతులతో పాటు అనేక రకాల మొక్కలను పరిశీలించారు. విద్యార్థినులు అందమైన పార్క్ లో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణంలో పలు క్రీడలు ఆడటంతో పాటు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ సందడిగా గడిపారు. అనంతరం హెచ్ఎం రాణి మాట్లాడుతూ ప్రతి రోజు చదువుతో పాఠశాలకే పరిమితమైన విద్యార్థినులకు ఆహ్లాదకరమైన పార్కును చూసేందుకే ఇటువంటి గార్డెన్ ట్రిప్ పర్యటన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కొత్త వాతావరణంలోకి తీసుకెళ్లేందుకు, అక్కడ పెరుగుతున్న రకరకాల మొక్కల పట్ల అవగాహన తోపాటు అధ్యయనం చేసేందుకు విద్యార్థులకు గార్డెన్ క్షేత్రస్థాయి పర్యటన ఎంతగానో దోహదపడుతుందన్నారు. అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 01:

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం మణుగూరు మండలం కూనవరం గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూడి కోటేశ్వరరావు తండ్రి పెద్ద రామయ్య అనారోగ్యంతో మృతి చెందగా దశదినకర్మలకు హాజరై చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మైనారిటీ అధ్యక్షుడు రహీం పాషా , మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య , పోలమురి రాజు , గాండ్ల సురేష్, గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**మిర్యాలగూడ, డిసెంబరు 1. ప్రభాతవార్త:.**



గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా గత నెల 30 నుండి వరకు స్వీకరించనున్న దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు రిటర్నింగ్ అధికారులు వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ చేసిన ఏర్పాట్లను హెల్ప్ డేస్ కు ఎన్నికల నోటి కేషన్, పంచాయతీల రిజర్వేషన్ సర్జరీ రావాలని ఎంపీడీవో అలివేలు మంగమ్మ ను అడిగి తెలుసుకున్నారు.



క్లస్టర్ పరది లో ఇప్పటివరకు వచ్చిన నామినేషన్లు, నామినేషన్లు వేసి ఎందుకు వచ్చిన అభ్యర్థులకు హెల్ప్ డెస్క్ ద్వారా అందిస్తున్న సమాచారం, నామినేషన్ పత్రాలతో జతపరచవలసిన ధృవపత్రాలు, ఫ్లెక్సీ బ్యానర్ తదితర అంశాలన్నింటిని ఆమె పరిశీలించారు. సమర్పించిన నామినేషన్లు అన్నింటిని ఎప్పటికప్పుడు స్కాన్ చేయడం, రిజిస్టర్ లో నమోదు చేయడంతో పాటు నామినేషన్ వివరాలను సకాలంలో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి పంపించడం, టీ పోల్ లో అప్లోడ్ చేయడం లో ఎలాంటి ఎలాంటిజాప్యం లేకుండా చూడాలన్నారు. నామినేషన్ స్వీకరించే గదిలో డిజిటల్ క్లాక్, 100 మీటర్ల పరిధిలో బందోబస్తు, ఓటర్ జాబితా ప్రచురణచి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలేపాటి, ఎంపీ ఓ, రిటర్నింగ్ అధికారి తదితరులున్నారు.

## కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నుండి 100 మంది సిపిఎం లో చేరిక

**మిర్యాలగూడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలంల ఆలగడప గ్రామంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్ కు చెందిన 100 మంది సోమవారం రాత్రి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సిపిఎం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం పోరాడే సిపిఎం పార్టీకి పేద ప్రజలు అండగా నిలవాలని కోరారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం రాజులేని పోరాటాలు చేస్తుందన్నారు. సిపిఎం పార్టీ సిద్ధాంతాలను యువత మహిళలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజా మానవాళికి ఎర్రజెండనే ప్రత్యామ్యామని యువకులు చైతన్యవంతులై సిపిఎం పార్టీని బలపరచాలని కోరారు. సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరా... ఆలేటి బిందు పేద ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీ సిద్ధాంతాలను నచ్చి తనతోపాటు తన కుటుంబం బంధువులు గ్రామంలోని యువకులు మహిళలు వందమందికి పైగా సిపిఎం పార్టీలో చేరినట్లు బీటెక్ చదివిన విద్యార్థి ఆలేటి బిందు తెలిపారు. ఆలగడప గ్రామ సర్పంచిగా తాను బరిలో నిలుస్తున్నానని, ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఆమె తో పాటు పూసపాటి నాగేందర్, పెద్ద పంగ మహేష్, మంద మహేష్, ఇంద్రపల్లి మధు, మీసాల వినోద్, యారం నాగరాజు మరి కొంతమంది చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పట్టిం రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు జోరుగా నామినేషన్ల పర్వం

**-తుంగపహాడ్‌లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి ఘనస్వాగతం**





**మిర్యాలగూడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



గ్రామపంచాయతీల ఎన్నికల్లో భాగంగా నామినేషన్ ప్రక్రియలో రెండో రోజు సోమవారం మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బెడుదురి వెంకట్‌రెడ్డి నామినేషన్ పత్రాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌లతో కలిసి అందజేశారు. అనంతరం స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు చేసినామినేషన్ పత్రాలను తీసుకొని ర్యాలీగా వెళ్లి తుంగపహాడ్ గ్రామపంచాయతీ కస్టర్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి వీరయ్యకు నామినేషన్ సమర్పించారు. ఎమ్మెల్సీలకు భారీగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగట్లలింగయ్యయాదవ్, నాయకులు లావూడి బలరాంనాయక్, మచ్చ





వెంకన్న, రెమడాల శ్రీను, చెన్నారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మధుసూదన్,ధనలక్ష్మి, మంగమ్మ, విజయ, ప్రమీల, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామపంచాయతీస్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా జక్కుల జక్కల రమణమ్మయల్లయ్యయాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌గా అభ్యర్థిగా జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి నామినేషన్ పత్రాన్ని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగాయం ఉపేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి రాములుతో కలిసి దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ాార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, వస్కుల రవి, మహబూబ్‌అలీ, వెంకటయ్య, గాయం రజిత, అరుంధతి, రామకృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు. తక్కెళ్లపాడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రాజేశ్వరి నామినేషన్ పత్రాన్ని బిఅర్ఎస్‌రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ, మాజీ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్‌లతో కలిసి రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి:

**నల్గొండ రూరల్ డిసెంబర్ 01, ప్రభాతవా**

నల్గొండ మండలం చెన్నూగూడం, దోమనపల్లి గ్రామాల్లో కాబోయే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో నల్గొండ సీఐ రాఘవులు, ఎస్సై సయిదాబాబు గ్రామాన్ని సందర్శించారు. ఎలక్షన్ సమయంలో శాంతి భద్రతలు కాపాడాలని ప్రజలకు సూచనలు చేశారు. ఎవరూ డబ్బులు, మద్యం పంపిణీ చేయకూడదని హెచ్చరికలు చేశారు. ఎలాంటి వివాదాలు, గొడవలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## కాంగ్రెస్ లో పలువురి చేరిక

**వేములపల్లి, డిసెంబర్ 1ప్రభాతవార్త**



:మండలంలోని మొల్కపట్నం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాదురి కిరణ్ రెడ్డి, జిల్లా నాయకులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, రెమడాల కర్ణాకర్, పెరిలి నగేష్, బారి పాండు, బొమ్మగాని హరికృష్ణ ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు తెలియజేశారు. గ్రామానికి చెందిన సోమనబోయిన సైదులు, రెమడాల సతీష్, ఈట నాగేందర్, ఈట జగదీష్, యల్లబోయిన లింగయ్య తదితరులు చేరగా పార్టీ కండువలు కప్పి వారిని ఆహ్వానించారు. పార్టీలో చేరిన కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కందిమల్ల వెంకటరెడ్డి, బొడ్డు జానకి రాములు, రాచూరి వెంకన్న, కొమ్మనబోయిన ఆంజనేయులు, బొమ్మగాని జానకి రాములు, మోసాల సాయి, జేరిపోతుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావు యాదవ్ కు ఘన సన్మానం

**మిర్యాలగూడ డిసెంబర్ 1 ప్రభాతవార్త**

జాతీయ అవార్డు గ్రహీత పుట్ల నాగేశ్వరరావు యాదవ్ ను మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా



సన్మానించార. ఇటీవల పత్రిక రంగంలో చేసిన సేవలకు గాను జాతీయ అవార్డు పొందిన మిర్యాలగూడ పట్టణానికి పుట్ల నాగేశ్వర్ రావు యాదవ్ కు,తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, సెక్రటరీ భోగవెల్లి వెంకటరమణ చౌదరి(బాబి) లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటో గ్రాపర్ గా నాగేశ్వర్ రావు యాదవ్ పత్రిక రంగంలో ప్రవేశించి జాతీయ స్థాయి అవార్డ్ స్వీకరిం చి స్థాయికి చేరుకోవడం హర్షనీయమన్నారు. భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదిగి మరిన్ని అవార్డులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, మిల్లర్స్ మేనేజర్ గిరి తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు నూతన జిల్లా కమిటీ ఎన్నిజిల్లా అధ్యక్షునిగా ఎగమంటి ఎల్లారెడ్డి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : సిరిసిల్ల సిఐటియు జిల్లా అధ్యక్షుడిగా ఎగమంటి ఎల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా కోడం రమణ,జిల్లా ఉపాధ్యక్షులుగా మూషం రమేష్ , గుర్రం అశోక్ , గురజాల శ్రీధర్ , సూరం పద్మ , జిల్లా సహాయ కార్యదర్శులుగా అన్నల్దాస్ గణేష్ , రమేష్ చంద్ర , గీస బిక్షపతి, జిల్లా కమిటీ సభ్యులుగా నక్క దేవదాస్ , సిరిమల్ల సత్యం , ఎలిగేటి రాజశేఖర్ , మల్యాల నర్సయ్య , బూర శ్రీనివాస్ , బదవేణి మంజుల , సావన పెల్లి రాములు , మాసం సురేష్ , దాసరి రూప , గట్ల స్వప్న , బెజుగం సురేష్ , జిందం కమలాకర్ , కవిత , కాసారపు శంకర్ , సావన పేల్లి శీను , కుమ్మరి కుంట కిషన్ , కుడిక్యాల కనకయ్య , సావన పెల్లి ప్రభాకర్ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలపై నిరంతరం పోరాడుతూ పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## సర్పంచ్ అభ్యర్థినిగా రమాదేవి నామినేషన్ దాఖలు

*దమ్మపేట డిసెంబర్ 1 ప్రభాత వార్త :*

దమ్మపేట గ్రామపంచాయతీ అభ్యర్థినిగా కాంగ్రెస్ పార్టీ తన మిత్రపక్షాలైన సిపిఐ,జనసేన తో కలిసి సర్పంచి అభ్యర్థిని గా పగడాల



రమాదేవి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఇంటి నుంచి మిత్రపక్షాలులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తో కలిసి ఆమె రోడ్డుపై నడుచుకుంటూ మార్గమధ్యంలో అందర్నీ పలకరిస్తూ పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. మీడియా ప్రతినిధులు పలకరించగా ప్రజలు తనకు అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఆమెతోపాటు మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు చినశెట్టి చిట్టిబాబు,చిన్న శెట్టి యుగంధర్, కక్కిరాల రమేష్, రొయ్యల కుమార్, గట్ల సర్వేశ్వరరావు, మిగిలిన వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థినిగా ధారా రోహిణి నామినేషన్ దాఖలు

*దమ్మపేట డిసెంబర్ 1 ప్రభాత వార్త :*

దమ్మపేట గ్రామపంచాయతీ అభ్యర్థినిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన



ధారా రోహిణి బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులతో కలిసి సోమవారం సర్పంచ్ అభ్యర్థినిగా నామినేషన్ దాఖలు చేశారు. వారితోపాటు 5 వార్డుకు పోటీ చేస్తున్న పసుమర్తి కుసుమ నామినేషన్లు దాఖలు చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ రమేష్ , గాజుబోయిన ఏసుబాబు, దారా యుగంధర్, జనార్ధన్, దారా పాపారావు, పాకనాటి శ్రీను బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుర్చీపై సూర్య గుంట్రూ దృష్టి....

*వేంసూర్,డిసెంబర్ 1,ప్రభాతవార్త.*

వేంసూరు మండలం మర్లపాడు గ్రామంలో రాబోయే సర్పంచ్ ఎన్నికలు,గ్రామ రాజకీయాలు మరింత చురుగ్గా మారాయి.ముఖ్యంగా 2019 లో మర్లపాడు నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గుర్తింపు సంపాదించిన సూర్య గుంట్రూ పేరు ఇప్పుడు మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది.సర్పంచ్ స్థానం ఈసారి ఎస్.సి రిజర్వ్ కావడం ఆయనకు అవకాశాలను మరింత దగ్గర చేసినట్లు చర్చ జరుగుతుంది.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం'ఒకే'కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం.సత్తుపల్లి ఎమ్మెల్యే దయానంద్ రాగమయి,కుటుంబంతో ఆయనకు ఇరవై సంవత్సరాల



సన్నిహిత సంబంధం ఉండటం,ఆ కుటుంబం పట్ల ఆయనకున్న నిబద్ధత అన్నీ ఆయనకు ప్లస్ గా మారవచ్చు.గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పూర్తి స్థాయి కార్యకర్తగా పనిచేసి,డాక్టర్ దయానంద్ కుటుంబం చేసిన సేవా కార్యక్రమాలు,వైద్య శిబిరాలు,సామాజిక సేవలు ప్రజలకు చేసిన సహాయాలు ఇవన్నీ సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి చేర్చారు.ఈసారి సర్పంచ్ అభ్యర్థిత్వం కోసం ఆయన పేరు బలంగా వినిపిస్తుంది.

## పాకలపాటికిదక్కిన గోల్డ్ మెడల్....

### మైసూర్ దత్తపీఠంలో పీఠాధిపతిచేగోల్డ్ మెడల్ అందుకున్న మాధవి ...

*సత్తుపల్లి డిసెంబర్1 ప్రభాతవార్త*

సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాకలపాటి శ్రీనివాసరావు సతీమణి పాకలపాటి మాధవి భగవద్గీతలో బంగారు పథకం దక్కించుకున్నారు. ఈ మేరకు కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ దత్తపీఠం లో పదివేల మందితో జరిగిన గీతా జయంతి వేడుకల లో పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద స్వామి చేతులు మీదుగా సోమవారం పాకాల పాటి మాధవి బంగారు పథకాన్ని అందుకున్నారు. భగవద్గీతలో



700 శ్లోకాలు కంఠస్థం చేసుకుని మైసూర్ దత్తపీఠం ఆధ్వర్యంలో స్వామి వేదం నేర్చుకున్న గణాపాటీలు నిర్వహించే పరీక్షల్లో 18 అధ్యాయాలలో ఎక్కడ అడిగితే అక్కడ కరెక్టుగా చెప్పిన వారిని ఈ గోల్డ్ మెడలకు ఎంపిక చేస్తున్నారు. ఈ అధ్యాయాలలో ఒకటే పదాలు రెండు రెండు గా ఉంటాయి గణాపాటీలు అడిగిన వాటికి కరెక్ట్ గా చెప్పిన వారిని ఎంపిక చేస్తారు. మైసూర్ దత్తపీఠం వారి ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకాలు ఆన్ లైన్ ద్వారా రోజుకి 50 మంది చొప్పున ఈ పరీక్ష లు నిర్వహించి రెండో రోజున ఎంపిక విధానాన్ని ప్రకటిస్తారు. మైసూర్ దత్తపీఠం వారు ప్రతి యాట రెండు పరీక్షలో నిర్వహించి ఉత్తీర్ణత సాధించిన వారికి గోల్డ్మెడలను అందిస్తున్నారు. డిసెంబర్ 1న మైసూర్లో పదివేల మందితో జరిగినగీత జయంతి వేడుకల్లో గోల్డ్ మెడలు సాధించిన పాకలపాటి మాధవికి మైసూర్ దత్తపీఠం అధిపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా సోమవారం బంగారు పథకాన్ని అందించారు. మైసూర్ దత్తపీఠంలో పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద స్వామి చేతుల మీదగా గోల్డ్ మెడల్ అందుకోవటం చాలా సంతోషంగా ఉందని పాకలపాటి మాధవి సోమవారం ప్రభాతవార్త తో చెప్పారు.

## ఎంపీడీవో దుకాణా సముదాయాలకు సీల్ టెండర్లు ఓపెన్ 23 కి మార్పు.....

*సత్తుపల్లి డిసెంబరు 1 ప్రభాతవార్త*

సత్తుపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఐదు దుకాణ సముదాయాలకు సీల్ టెండర్ల దరఖాస్తులు స్వీకరణ తేదీ సోమవారంతోముగియవడంతో ఇట్టి సీల్ టెండర్లు రెండవ తేదీన నిర్వహించాల్సి ఉండగా స్థానిక సంస్థలు ఎన్నికల దృష్ట్యా ఈ తేదీని ఈనెల 23వ తేదీకి మార్చినట్లు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు సోమవారం పత్రికలకు తెలిపారు. మండల పరిషత్ ఆవరణలో ఉన్న ఐదు దుకాణాలకు 12, 2025 నుండి11,2028 వరకు అద్దెకిచ్చుటకు టెండర్ల దరఖాస్తులుఇచ్చుప్రక్రియసోమవారంతో ముగిసింది. రెండవ తేదీ ఇట్టి సీల్డ్ టెండర్స్ స్వీకరణ, ఓపెన్ ప్రక్రియను గ్రామపంచాయతీ ఎన్నికల వలన ఈ నెల 23వ తేదీకి దీన్ని మార్చబడిందని తెలిపారు. 23న ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు సీల్ టెండర్స్ స్వీకరించి అదే రోజు మధ్యాహ్నం330 గంటలకు టెండర్ దారుల సమక్షంలో తెరవబడునని ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలభివృద్ధి....

### -- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

*వీణవంక, ప్రభాత వార్త:*

కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులతోనే గ్రామాలభివృద్ధి జరుగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల మండల కార్యశాల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని 26 గ్రామాల్లో బిజెపి బలపరిచిన సర్పంచులు భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు. ప్రతి గ్రామం నుండి పోటీ చేసే అభ్యర్థుల పేర్లు స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారని, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి టికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి నర్సింహా రాజు, మాజీ మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, సీనియర్ నేతలు పెద్ది మల్లారెడ్డి, మారముల్ల కొమురయ్య, ముత్యాల రవీందర్, చేతి వెంకటేశ్వర్లు, కొండల్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి తో వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.




## నకిలీ కాల్ సెంటర్ పేరుతో నగదు లావాదేవీలు....

### సైబర్ క్రైమ్ పోలీసులు వలలో సత్తుపల్లి వాసులు....

*సత్తుపల్లి డిసెంబర్1 ప్రభాతవా*

డ్బబ్బు సులువుగా సంపాదించాలని కొందరు యువకులు ముఠాగాఏర్పడి నకిలీ కాల్ సెంటర్ నీ ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు నగదును లావాదేవీలు నడిపినట్లు సైబర్ క్రైమ్ పోలీసుల ఇన్వెస్టిగేషన్లో తేలినట్టు తెలిసింది. సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి, లింగాల, గ్రామాలకు చెందిన, ఏంసూరు మండలం లింగపాలెం గ్రామానికి చెందిన యువకులు ఓ ముఠాగా ఏర్పడి హైదరాబాదు, మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీ ఏరియాలో రిడ్జ్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఒక ఫేక్ కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లుతెలుస్తోంది. ఆస్ట్రేలియా పౌరులు లక్ష్యంగా ఈ సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా పౌరులకు ఫోన్ చేసి వాళ్ళ ఖాతా నుంచి అక్రమంగా అదే దేశంలో ఉండే ఇండియా పౌరులు ఖాతాకు కోట్లాది రూపాయలునగదు మల్లిస్తూ మోసాలకు ఈ ముఠా పాల్పడుతున్నట్లు పోలీసులు దర్యాప్తులో తేలినట్లు తెలిసింది. ఈ అక్రమాలు బయటపడడంతో కొందరు సైబర్ పోలీసులకు చిక్కగా మరికొందరు పరార్ లో ఉన్నట్లు తెలిసింది. సైబర్ క్రైమ్ పోలీసులు కల్లూరు, ఏం సూర్రు మండలాల్లో పరారైన ఈ వ్యక్తులు కోసం గాలింపు చర్యలుచేపట్టినట్లు తెలిసింది. ఈ విషయమై సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగం ను ప్రభాతవార్త సోమవారం అడగగా సైబర్ క్రైమ్ పోలీసులు వచ్చిన విషయాన్ని ధ్రువీకరించారు.

## టెండర్ ను రద్దు చేయాలని డిప్యూటి తహశీల్దార్ కు వినతి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శివారులో ఏర్పాటు చేయతలపెట్టిన సాలిడ్ వేస్ట్‌వేస్ట్ టు ఎనర్జీ ప్రాసెసింగ్ యూనిట్ టెండర్ ను వెంటనే రద్దు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వారు హుజురాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ సాయి కృష్ణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ తో పాటు ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల హుజురాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతారని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని చెడగొట్టే ప్రాజెక్టును ప్రభుత్వం పక్కన పెట్టాలని వారు డిమాండ్ చేశారు. కొత్తపల్లి సమీపంలో ఈ యూనిట్ నెలకొల్పడం వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు ఆరోగ్యపరంగా తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డంపింగ్ యార్డు నుంచి వెలువడే కాలుష్యం కారణంగా శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులు సహా అనేక రకాల అనారోగ్య సమస్యలు, దుష్ప్రభావాలు తప్పవని వారు అన్నారు. వాతావరణ కాలుష్యం పెరిగి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, సమీప గ్రామాల్లోని పశువులు, జంతువులకు కూడా ఇబ్బందులు తలెత్తుతాయని వారన్నారు. ప్రజారోగ్యం పర్యావరణ భద్రత దృష్ట్యా, కొత్తపల్లి సమీపంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డు నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని, ఈ ప్రాజెక్టును నివాస ప్రాంతాలకు దూరంగా మరొక ప్రదేశానికి తరలించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎండి. ఖాలీద్ హుస్సేన్, వేల్పుల రత్నం, సాదుల రవీందర్ బాబు, మేకల తిరుపతి, వేల్పుల ప్రభాకర్, పసుల స్వామి, ప్రకాష్, వెంకట రమణ, రమేష్, గోపాల్ రావు, గోస్కుల ముత్యం రాజు, ఉప్పు శ్రీనివాస్, చందు, రవీందర్, దొంత సంపత్, సొల్లు దశరథం, ఎండి. లడ్డు, ఎండి. అజ్జు, రాజేశ్వర రావు, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా కల్వర్టులు

**ఏళ్లుగా మరమ్మత్తులు నోచుకోని వైనం**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**

వైరా రూరల్ డిసెంబర్ 1 (ప్రభాతవార్త)

వైరా మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు సాగించాలంటే వైరా రిజర్వాయర్ ఎడమకుడి కాలువల సాగర కాలువలు డిస్ట్రిబ్యూటర్ కాలువలపై నుంచి వెళ్లాలి ఈ కలవాట్లపై నుంచి వెళ్లే ప్రధాన రహదారులు ఇరుకుగా ప్రమాదకరంగా ఉన్నాయి ఇక్కడ ప్రయాణించే సమయంలో ఆదమరిస్తే ఇక అంతే సంగతులు ఈ ఇరుకు మార్గాల గుండా వెళ్లి ఆటో దారులు భారీ వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారు. ఈ కలవర్టులు శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రయాణ సమయంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు మండలాల్లో కల్వర్టులు ఇలా రెబ్బవరం కానాపురం గ్రామాల మధ్య వైరా కూడి రిజర్వాయర్ కుడికాలు మీద ఉన్న కల్వర్టుకు



ఇరువైపుల రక్షణ గోడలు విరిగిపోయింది ఇరుకుగా ఉండటంతో పాటు సమీపంలోని మాలుమూల మలుపు ప్రమాదకరంగా ఉంది. గొల్లపూడి గొల్లనపాడు వయా అష్టగుర్తి గ్రామాల మధ్య సాగర్ కాలువ ఉన్న కల్వర్టు తీరుకుగా శిథిలమైంది. ఇటుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆటోవాలాలు నిత్యం పదుల సంఖ్యలో ప్రయాణికులు ఎక్కించుకొని రాకపోకలు సాగిస్తుంటారు ఈ మార్గ గుండా ప్రయాణించాలంటే ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి వైరా నుంచి సిరిపురం వెళ్లేందుకు స్టేజి పినపాక వద్ద ఉన్న కల్వర్టు రాకపోకలు అనుకూలంగా ఉన్నప్పటికీ రక్షణ గోడలు తక్కువ ఎత్తులో ఉండి ప్రమాదాలకు



నిలయంగా మారింది. డిస్ట్రిబ్యూటరీ కాలువ మీద ప్రమాదకరంగా కల్వర్టు ఖానాపురం గరికపాడు గ్రామాల వైరా రిజర్వాయర్ కుడికాలువకు అనుసంధానంగా 19 నెంబరు డిస్ట్రిబ్యూటరీ కాలువ మీద ఉన్న కల్వర్టు శిథిలావస్థకు చేరి అత్యంత ప్రమాదకరంగా మారింది ప్రధాన మార్గంగా ఉన్న ఈ లింకు రోడ్డుపై నుంచి 15 గ్రామాల ప్రజలు రైతులు కు సంబంధించిన సుమారు 150 ఎకరాలకు పైగా పంట పొలాలు ఉన్నాయి వారంతా మందుకట్టలని పండించిన పంటలను ట్రాక్టర్ల పై తీసుకురావాలి కావున ఎటువంటి ప్రమాదం జరగక ముందే అధికారులు కల్వర్టుకు మరమ్మత్తులు చేయడమా లేక కొత్త కల్వర్టు నిర్మించటమా ఏదో ఒకటి చేయాలని రైతులు వాహనదారులు కోరుతున్నారు




## సిపిఎం సానుభూతిపరుడు వెంకయ్య మృతి

వైరా రూరల్ డిసెంబర్ 1 ప్రభాతవార్త



వైరా మండల పరిధిలోగల లింగన్న పాలెం గ్రామమునకు చెందిన సిపిఎం సానుభూతి పరుడు జుంజునూరు వెంకయ్య 80 సం: అనారోగ్యంతో సోమ వారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈరోజు ఉదయం లింగన్నపాలెం గ్రామం నందు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు మృతి చెందిన జంజునూరు వెంకయ్య భౌతిక కాయంపై పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులును పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వెంకయ్యకు ఇద్దరు కుమారులు ఆదాము, వైకుంతం ఉన్నారు. జుంజునూరు వెంకయ్యకు పుష్పలు ఉంచి నివాళులర్పించిన వారిలో సిపిఎం డివిజన్ నాయకులు తోట నాగేశ్వరరావు, గ్రామ శాఖ కార్యదర్శి బాణాల కృష్ణమాచారి, మాజీ ఎంపీటీసీ షేక్ జానిమియా, షేక్ ఉద్దండు సాహెబ్, జుంజునూరు కృష్ణ, కొర్ర కొప్పు ఇర్మియ, కొర్ర కొప్పు నాగేశ్వరరావు, తోటకూర బాబురావు,తోటకూర గోపాలరావు తదితరులు ఉన్నారు.

# వైరాలో కాంగ్రెస్ భారీ ర్యాలీ ర్యాలీ

వైరా టౌన్ డిసెంబర్ 1 (ప్రభాతవార్త )

ఖమ్మం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయనున్న నూతి సత్యనారాయణ ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు ఎన్ వి ఎస్ గార్డెన్ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు డప్పు మేళలతో కోలాటాలతో కోలాహలంగా ర్యాలీ నిర్వహించారు వైరా నియోజకవర్గ కేంద్రంలో ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షునిగానూతిసత్యనారాయణ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా వైరా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం



దగ్గర ర్యాలీని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, జిల్లా నాయకులు బాలాజీ నాయక్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మార్కెట్ చైర్మన్ బోళ్ల గంగారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, దొబ్బల సౌజన్య , కొప్పురావురి శబరినాథ్ ,ధర్నా



రాజశేఖర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు , డాక్టర్ కాప మురళీకృష్ణ, పమ్మి అశోక్ , బత్తుల గీత, తోటకూర శ్రీకాంత్ గుమ్మ రోశయ్య ముత్యాల కోటేశ్వరరావు పాలేటి నరసింహారావు ఊరుకొండ వెంకటేశ్వరరావు రంగా జనార్దన్ రావు రత్నాకర్ ముళ్ళపాటి సీతారాములు ముళ్ళపాటి రంగారావు బుజ్జి మిట్టపల్లి శ్రీనివాసరావు మరికంటి రాంగోపాల్ మరికంటి డిడి కుమారి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వైరా మండలంలో 28 వార్డులు ఏకగ్రీవం

వైరా రూరల్ డిసెంబర్ 1 ప్రభాతవార్త

వైరా మండలంలో 28 వార్డులు ఏకగ్రీవమయ్యాయి లక్ష్మీపురంలో 6 వ వార్డు కోష్టాలలో6. నారపనేనిపల్లి లో 1.2.4.5.8. గోవిందాపురంలో 1.5.6.7.8 లింగన్నపాలెంలో 2.4.5.6 పినపాకలో 1. నుంచి 5 వార్డులు పుణ్య పురంలో 8 వార్డులు మొత్తం 28 వార్డులు ఏకగ్రీవమైనట్లు అధికారులు స్పష్టం చేశారు.

## వాహనాలు తనిఖీ

ఏన్కూరు,డిసెంబర్ 01,ప్రభాత వార్త :



గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో భాగంగా..వాహనాల తనిఖీలను పోలీసులు ముమ్మరం చేశారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎస్.ఎస్.టీం సభ్యుల ఆధ్వర్యంలో ఎస్ఐ నారబోయిన సంధ్య పలు వాహనాల తనిఖీలు చేపట్టారు.వాహన చోదకులవివరాలు..లైసెన్సులు..ధ్రువీ కరణ పత్రాలు..వాహనాలలో తరలిస్తున్న వస్తువులు..సరుకులను లోతుగా పరిశీలించారు.వాహనాలలో ప్రయాణిస్తున్న వారు వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ..తనిఖీల సమయంలో సిబ్బంది అ ప్రమత్తంగా వ్యవహరిం చడంతోపాటు..వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి.. అక్రమ నగదు..మద్యం రవాణాను అరికట్టాలని ఆమె సూచించారు.వా హన దారులకు ఎన్నికల నిబంధనల గురించి సంధ్య వివరించారు.ఎలాంటి సరైన ఆధారాలు లేకుండా అధిక మొత్తంలో నగదు..లేదా మద్యం రవాణా చేస్తూ దొరికితే..సంబంధిత డబ్బులు లేదా..మద్యం తక్షణమే సీజ్ చేయబడతాయ ని ఆమె తెలిపారు.ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే పోలీస్ శాఖ కఠినంగా వ్యవ హరిస్తుందని ఆమె స్పష్టం చేశారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చ ర్యలకు ఎవరైనా పాల్పడితే..వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.ద్విచక్ర వాహన దారులు తప్పకుండా తలకు హెల్మెట్ ధరించాలని..మద్యం సేవించి వాహనా లు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని..ఆమె హెచ్చరించారు.కారు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలన్నారు.వాహనం కలిగిన ప్రతి ఒక్కరూ వాహన పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్..కలిగి ఉండాలని వాహ నదారులకు ఆమె సూచించారు.ఈ తనిఖీలలో ఎస్.ఎస్.టీం సభ్యులు.ఎం పీడీవో భాగ్యశ్రీ,ఎంపీఓ జీవీఎస్ నారాయణ,సెక్రటరీ కిషన్,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పోరు..కసరత్తు జోరు

.ఏన్కూరు,డిసెంబర్ 01,ప్రభాత వార్త

:పల్లెల్లో గ్రామపంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది.గ్రామపంచాయతీ ఎ న్నికలకు కసరత్తు ప్రారంభించిన వేళ రాజకీయ పార్టీల కదలికల్లో వేగం పుం జుకుంది.మొదటగా గ్రామపంచాయతీ ఎన్నికలకు సుముఖత వ్యక్తం చేయ డంతో ఆశావాహులు తెరపైకి వచ్చారు..దీంతో పల్లెల్లో రాజకీయ వేడెక్కింది. ఏనుకూరు మండలంలో గ్రామ పంచాయతీల ఎన్నికల వేడి రాజు కుంటుంది. ఆశావాహులు పంచాయతీ బరిలో దిగేందుకు సన్నద్ధము అవుతున్నారు.ఎ న్నికలలో గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.రిజర్వేషన్ అనుకూలించి న చోట మాజీ సర్పంచులతో..రాజకీయ పార్టీలలో ఉన్న వ్యక్తులు పంచాయ తీ ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధం అవుతున్నారు.అదే సమయంలో యు వకులు పంచాయతీ ఎన్నికల పోటీ చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.కు ర్చీ కోసం సమరం మొదలైంది.రాష్ట్ర ఎన్నికల సంఘం మూడు విడతలలో ఎన్నికల నగారా మోగించడంతో అభ్యర్థులు..నువ్వా..నేనా అన్నట్లు తలప డేందుకు సిద్ధమవుతున్నారు.

పోటా పోటీగా ఆర్థిక సహాయాలు..గ్రామాలలో ఎవరైనా చనిపోతే వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందించడం పోటీ పోటీగా నిర్వహిస్తున్నారు.తమ వర్గం వాళ్లు ఎవరు? పక్క వర్గం వాళ్ళు ఎవరు అనే అంశాలను చర్చించుకుంటున్నారు.కులాల వారిగా ఓట్లను తమ వైపునకు ఎలా మలుచుకోవాలనే విషయాలలో మల్లగుల్లలు పడుతున్నారు.

రాజకీయాల వైపు యువత చూపు..

రాజకీయాలంటే పెద్దగా ఆసక్తి చూపని యువత ధోరణిలో ప్రస్తుతం మార్పు స్పష్టంగా కనబడుతుంది.రాజకీయాల్లోకి రావడానికి మక్కువ చూపుతున్నా రు.అందుకు గ్రామపంచాయతీ ఎన్నికలను అవకాశముగా మలుచుకోవాల ని ఎంతోమంది యువకులు భావిస్తున్నారు.అటు రాజకీయ హోదాను అను భవించేందుకు..అదే సమయంలో ఇటు ప్రజాసేవ చేయవచ్చన్న ఆలోచనతో చాలామంది యువనేతలు గ్రామపంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్నా రు.విద్యావంతులైన యువకులు పోటీకి ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో..గెలుపొందడం ద్వారా గ్రామాలలో మార్పు తీ సుకురావచ్చని యువకులు ఆలోచిస్తున్నారు. సామాజిక మాధ్యమాలు..యువతకు ఆయుధం.ఓటర్లలో విశ్వాసాన్ని సంపాదించడానికి సోషల్ మీడియా ప్రచారం..సందేశా లు వంటి ద్వారా యువ నాయకులు వినియోగిస్తున్నారు.గ్రామ ప్రజలతో ప్ర త్యక్షంగా కలవడం..సర్వేలు నిర్వహించడం..సమస్యలు నోట్స్ చేసుకోవడం వంటి విధానాలతో ప్రజల మన్నలను పొందుతున్నారు. 21 గ్రామ గ్రామపంచాయతీలు..178 వార్డులు..ఏనుకూరు మండలంలో మొత్తం 25 గ్రామపంచాయతీలకు గాను 21 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు మండలములో మూడోవ విడతలో ఎన్నికలు జర గనున్నాయి.ఏన్కూరు..జన్నారం..ఆరికాయలపా డు..నాచారం ఈ నాలుగు గ్రామపంచాయతీలు వ్యవహారము కోర్టులో ఉండడంతో..వాటికి ఎన్నికలు జ రగడం లేదు.మండలంలోని మొత్తం..27920 మంది ఓటర్లు ఉన్నారు.అయి తే నాలుగు గ్రామపంచాయతీలకు ఎన్నికలు లేకపోవడంతో వాటిని మినహాయిస్తే 21447 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నా రు.అందులో భాగంగా..మహిళలు10,305.. పురుషులు11,142 మంది ఓ టర్లు ఉన్నారు మండలంలో 216 వార్డులకు గాను..178 వార్డులకు మాత్రమే ఎన్నికలు జరుగునున్నాయి..ఏ గ్రామానికి వెళ్లిన చర్చ..ఒకటే ఎవరి బలము ఎం? ఎవరు గెలుస్తారు? పల్లె పోరు ఆసక్తి కర మలుపు తిరిగిన నేపథ్యంలో ప్రచారం మరింత వేగంగా..అందేలా కనిపిస్తుంది.పల్లెల్లో ఎన్నికలసందడి మొ దలు కావడంతో స్థానిక ఎన్నికలను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకు న్నాయి.

# రేపటి నుంచి మండలంలో సర్పంచి నామినేషన్లు ప్రారంభం....

## మండలంలో సర్పంచులు నామినేషన్ వేసే కేంద్రాలు....

సత్తుపల్లి డిసెంబరు 1 ప్రభాతవా

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించ తలపెట్టడంతో సత్తుపల్లి నియోజకవర్గంలో మూడవ దశ బుధవారం నుండి సర్పంచ్, వార్డ్ నెంబర్ల అభ్యర్థులు నామినేషన్లో దాఖలుచేసుకోవడా నికి అధికారులు ఏర్పాటు చేశారు. మూడవ తేదీ నుంచి 5వ తేదీ వరకు అభ్యర్థులు నుండి నామినేషన్లుస్వీకరించబడునుసత్తుపల్లి మండలంలో 21 గ్రామపంచాయతీ లలో208 వార్డు సభ్యులకు, ఏడు క్లస్టర్ల ను ఏర్పాటు చేసిఅభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరించడానికి ఏర్పాటు చేశారు. ఒక్కొక్క క్లస్టర్లు లో రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్ ఓ) అసిస్టెంట్ టర్నింగ్ ఆఫీసర్ (ఏ ఆర్ ఓ) లతోపాటు ఒక కంప్యూటర్ ఆపరేటర్ను ఏర్పాటు చేశారు. అభ్యర్థుల నామినేషన్ లు మూడు నుంచి 5వ తారీఖు వరకు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరించినవి, ఆరో తారీకు దరఖాస్తులు పరిశీలన, ఏడున అప్పీలు, 8న అప్పీలపై నిర్ణయం, 9వ తేదీన ఉపసంహరణ అనంతరం సాయంత్రం మూడు గంటల తరువాత రంగంలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు. 17వ తేదీ ఎన్నిక ఉదయం ఏడు గంటల నుంచి 1:00 వరకు పోలింగ్, అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు అదే రోజు ఫలితాలు, అదేరోజు సాయంత్రం ఉపసర్పంచ్ ఎన్నికకూడానిర్వహించనున్నారు. మండలంలో నామినేషన్లు స్వీకరించే క్లస్టర్ల ఇవే...మండలంలో ఏడు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి అధికారులు ఏర్పాటు చేశారు. ఒక్కో గ్రామ పంచాయతీల్లో రెండు నుంచి మూడు పంచాయతీల వారు నామినేషన్ లను దాఖలు చేసుకోవటానికి వీలు కల్పించారు. కిష్టారం గ్రామపంచాయతీ కార్యాలయంలో, కిష్టారం, చెరుకుపల్లి ,యాతాలకుంట, గ్రామ పంచాయతీల వారు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చు, ఆర్వోలుగా ఈ పద్మ, ఎస్ శ్రీనివాసరావు నియమించారు. రుద్రాక్ష పల్లి జిపి లో, రుద్రాక్ష పెళ్లి, బుగ్గపాడు, కాకర్లపల్లి, రేగళ్లపాడు పంచాయతీల వారు నామినేషన్లు దాఖలు చేసుకోవాలి, ఎన్నికల అధికారులుగా వై రామయ్య, ఎం రవిబాబులను నియమించారు. కొత్తూరు క్లస్టర్లో, రేజర్ల, కొత్తూరు పంచాయతీలు వారు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చు, ఎన్నికల అధికారులుగా కావేటి మోహనావు, సిహెచ్ సుధాకర్ రెడ్డి లను నియమించారు. సిద్దారం క్లస్టర్లో, సిద్దారం, సదా శివుని పాలెం, గౌరు గూడెం పంచాయతీల వారు నామినేషన్ దాఖలు తీసుకోవచ్చు, ఎన్నికల అధికారులుగా డి శ్రీనివాసరావు, షేక్ లాల్ మొహమ్మద్ లను నియమించారు. కిష్టాపురం క్లస్టర్లో, కిష్టాపురం, నారాయణపురం, తుంబూరు, గ్రామపంచాయతీలు వారు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చు, ఎన్నికల అధికారులుగా ఎస్ నాగేశ్వరరావు, ఖాన్ వరహాన ను నియమించారు. గంగారం క్లస్టర్ లో, గంగారం, రామ గోవిందాపురం, రామనగరం, గ్రామపంచాయతీలు వారు నామినేషన్ లో దాఖలు చేసుకోవాలి, ఎన్నికల అధికారులుగా కె ప్రభాకర్ రావు, ఏ ఎల్ వి రాంబాబు, లను నియమించారు. బేతుపల్లి క్లస్టర్లో, బేతుపల్లి, తాళమడ, పాకల గూడెం గ్రామపంచాయతీలు వారు నామినేషన్ లో దాఖలు చేయాలి, ఎన్నికల అధికారులుగా బత్తుల శ్రీనివాస్ వి పుల్లారావు లను నియమించారు. పై కేంద్రాల్లో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ప్రభాతవార్తకు సోమవారం తెలిపారు




## కిష్టారం నామినేషన్ క్లస్టర్ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్....

సత్తుపల్లి డిసెంబర్ 1 ప్రభాత వార్త

సత్తుపల్లి నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ సర్పంచి వార్డ్ నెంబర్ ల ఎన్నికలు మూడవ దశ బుధవారం నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్న సందర్భంగా కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మండలంలో నామినేషన్ల స్వీకరించే క్లస్టర్ కేంద్రాలనిసోమవారంపరిశీలించారు. ముందుగా మండల ంలోని కిష్టారం గ్రామపంచాయతీలో నామినేషన్లు సేకరణకు ఏర్పాటుచేసిన క్లస్టర్ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించి నామినేషన్ లో దాఖలు చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి వారికి సహాయ సహకారాలు అందించాలని అధికారులకు ఆయన సూచించారు. అదే విధంగా సత్తుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సందర్శించే పోలింగ్ స్టేషన్ వారీగా మెటీరియల్ సెగ్రేషన్ తీరును ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు సబ్ కలెక్టర్కు వివరించారు. ఆయన వెంట సత్తుపల్లి తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఎంపీఓ జోష్నాదేవి, డిప్యూటీ తాసిల్దార్ శివకృష్ణ ,గ్రామపంచాయతీ సెక్రటరీ రమణ స్వామి, మాస్టర్ ట్రైని మధు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.



## హైదరాబాదీ బిర్యానీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఐ డి సి చైర్మన్....

సత్తుపల్లి డిసెంబరు1 ప్రభాతవా

సత్తుపల్లి పట్టణం జ్యోతినిలయం పాఠశాల ఎదురుగా బాబాస్ హైదరాబాదీ బిర్యానీ ఇరానీ చాయ్ రెస్టారెంట్ నుఫాన్ షాప్ లను సోమవారం తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మరియు రాష్ట్ర కాంగ్రెస్ డాక్టర్ కోటూరి మానవతారాయ్ లు ప్రారంభించారు.సత్తుపల్లి పట్టణ ప్రజలకి హైదరాబాద్ తరహా బిర్యానీ ఇరానీ చాయ్ రుచులు అందించేందుకు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఫజల్ రహమాన్ ఈ రెస్టారెంట్ అన్ని హంగులతో తెరిచారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ ఎంపిటిసి ఐ కృష్ణ,బచ్చు వెంకటేశ్వరరావు, ఎండి సమద్, భాస్కరరావు,ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## సత్తుపల్లి నుండి వాడపల్లికి డీలక్స్ బస్సు....

### డిపో మేనేజర్ ఊటుకూరి సునీత....

సత్తుపల్లి డిసెంబర్ 1 ప్రభాత వార్త

ఆంధ్రప్రదేశ్ లోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వాడపల్లికి ప్రతి శుక్రవారం రాత్రి 10 గంటలకు సత్తుపల్లి డిపో నుండి ప్రత్యేక డీలక్స్ బస్సు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత సోమవారం ఒక ప్రకటన తెలిపారు. శుక్రవారం రాత్రి 10 గంటలకు సత్తుపల్లి బస్టాండ్ నుండి డీలక్స్ బస్సు బయలుదేరి వాడపల్లి చేరుకుంటుందని. దర్శనానంతరం ఉదయం 8 గంటలకు వాడపల్లి నుండి బస్సు బయలుదేరుతుందని అన్నారు. చార్జీ పెద్దలకు 630 రూపాయలు పిల్లలకు 340 నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ఆన్లైన్ రిజర్వేషన్ ద్వారా టికెట్లను బుకింగ్ చేసుకోవచ్చునని అన్నారు. రిజర్వేషన్ నెంబర్ 68515 నంబర్తో టికెట్లు బుకింగ్ చేసుకోవచ్చు అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ సునీత కోరారు. మరిన్ని వివరాలకు 9866619189,9550767375, 9959225962 లను సంప్రదించవచ్చునని అన్నారు.




## నూతనంగా మద్యం షాపులు ప్రారంభం

కల్లూరు, డిసెంబర్ 01, ప్రభాతవార్త

కల్లూరు మండలంలో వైన్ షాపులను సోమవారం పొంగులేటి



మహేందర్ రెడ్డి ప్రారంభించారు.కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో మధిర రోడ్లో కల్లూరు పట్టణ వాసులకు మూడు షాపులు వైన్ షాపులు, కల్లూరు రూరల్ లో చెన్నూరులో రెండు వైన్ షాపులు, గతంలో ఆరు షాపులు ఉండగా వాటిని కుదించి ఐదు షాపులు మాత్రమే మండలానికి కేటాయించారు. మండల పరిధిలోని గతంలో చిన్న కోరుకొండి, నారాయణపురం గ్రామాలలో ఉన్న వైన్ షాపులను తొలగించారు.

## కాటేపల్లి ని పరామర్శించిన సండ్ర

కల్లూరు, డిసెంబర్ 01, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మం హాస్పిటల్ నందు వైద్యం చేయించుకుని కల్లూరు లోని తన స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటున్న కల్లూరు మున్సిపాలిటీ, కల్లూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య జిల్లా యువజన, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు



కాటేపల్లి కిరణ్ కుమార్ ను సోమవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి, యోగ క్షేమాలు తెలుసుకొని, ఆరోగ్యం కొరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి నాయకులు కట్టా.అజయ్ బాబు, లక్కినేని.రఘు, మేకల కృష్ణ, కాటేపల్లి రజనీకాంత్, చారు గుండ్ల సందీప్, కమ్మి, టైలర్ ప్రసాద్, కొరకొప్పు ప్రసాద్, రవుఫ్, దార్ల నర్సింహా రావు, జమలయ్య, ఖమ్మం పాటి రమేష్, సిహెచ్ కిరణ్, సామేలు, ఏనుగుల అంజి, మోర్య తదితరులు పాల్గొన్నారు.



# మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్ ప్రారంభించిన మాజీ ఎంపీ నామ

**దేశంలో తొలి సారిగా టన్ను చెరుకు సరఫరా చేసిన రైతుకు అరకిలో పంచదార ఉచితం**

**రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలుసు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెల్లడి**

*నేలకొండపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

2025-26 చెరకు క్రషింగ్ సీజన్ కు సంబంధించిరాజేశ్వరపురం గ్రామ సమీపం లోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నందు సోమవారం ఉదయం గంటలు 9.46 నిమిషాలకు ఆ ఫ్యాక్టరీ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు చిన్నమ్మ దంపతులు ప్రారంభించారు. తొలుత ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని వారు పూజలు చేశారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ కొన్నప్పటి నుండి ఆర్థికంగా భారీ నష్టాలు వస్తున్నప్పటికీ ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలిసిన వాడిగా రైతన్నలకు అండగా ఉంటూ రైతు శ్రేయస్సు దృష్ట్యా ఫ్యాక్టరీని నడిపిస్తున్నామని చెప్పారు. దేశంలోనే తొలి సారిగా రైతు సోదరుల కోరిక మేరకు టన్ను చెరుకు సరఫరా చేసిన రైతులకు అరకిలో పంచదార 2026 27 గానుగ సీజన్ లో ఉచితంగా ఇస్తామని ఆయన ప్రకటించారు. ఈ ఫ్యాక్టరీ అభివృద్ధికి మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య అహర్నిశలు కృషి చేస్తూన్నారని, భవిష్యత్తులో కూడా సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. ఫ్యాక్టరీని నమ్ముకొని దాని వెనుక వేలాది మంది రైతులు, వందలాది కుటుంబాల జీవనం ఉందని, అందుకే ఎన్ని కష్టాలు, నష్టాలూ వచ్చినప్పటికీ నిబద్ధతతో ఈ ఫ్యాక్టరీని ముందుకు తీసుకుపోతున్నామని ఆయన చెప్పారు. రైతు సోదరులు అందరు చెరకు విరివిగా సాగు చేసి ఫ్యాక్టరీ అభివృద్ధికి తోడ్పడటంతో పాటు రైతు సోదరులు అభివృద్ధి చెందాలని ఆయన చెప్పారు. రైతులు అభివృద్ధి తనకు ఎంతో ముఖ్యమని, రైతులతోనే ఫ్యాక్టరీ ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఏ చెక్కర ఫ్యాక్టరీ ఇవ్వని విధంగా టన్నుకు అత్యధిక మద్దతు ధర ఇవ్వడంతో పాటు, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీ కంటే మధుకాన్ చెక్కర ఫ్యాక్టరీ అధిక సబ్సిడీ ఇస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కెన్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రావు, ఏవిపి వై. కోటయ్య, డీజీఎం కేన్ అప్పారావు, ఏజీఎం హెచ్ఆర్ నరేష్, పలు విభాగాల అధిపతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులుతో పాటు వివిధ గ్రామాల చెరకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఆంధ్రప్రదేశ్ టు తెలంగాణ వయా కట్టుకాచారం ద్వారా ధాన్యం అక్రమ రవాణా

**ఆంధ్ర ధాన్యం నల్గొండ, సూర్యాపేట జిల్లా లోని రైస్ మిల్లులకు రవాణాధాన్యం**

**బోనస్ కోసం దళారుల అక్రమ దందా**

**అక్రమంగా రవాణా చేస్తున్న ధాన్యం లారీలను అడ్డుకున్న కట్టుకాచారం గ్రామస్తులు**

*నేలకొండపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం లోకి సరిహద్దు గ్రామాల ద్వారా ధాన్యం అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాన్యంకు ఇస్తున్న మద్దతు ధర, బోనస్ ను సొమ్ము చేసుకునేందుకు ఆంధ్ర, తెలంగాణ దళారుల సిండికేట్ కుమ్మక్కై ఈ అక్రమ రవాణా యదేచ్ఛగా సాగిస్తోంది. ఇంత పెద్ద ఎత్తున ధాన్యం సరిహద్దు రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం లోకి వస్తున్న అడ్డుకోవలసిన అధికారులు అవినీతి మత్తులో జోగుతున్నారు. ప్రతిరోజు వందల కొద్ది ధాన్యం లారీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్ర లోని నల్గొండ, సూర్యాపేట జిల్లా లోని పలు రైస్ మిల్లులకు రవాణా అవుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఈ అక్రమ ధాన్యం లారీల రవాణా సోమవారం నేలకొండపల్లి మండలం లోని కట్టుకాచారం గ్రామం వద్ద రైతులు అడ్డుకొని నిలిపివేశారు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసిన ఏ అధికారి స్పందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర, బోనస్ రూ.500లును అప్పనంగా క్యాష్ చేసుకుని దండుకుంటున్న దళారుల వ్యవహారాన్ని రెవెన్యూ, సివిల్ సప్లయిస్, వ్యవసాయ మార్కెట్, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఆంధ్ర, తెలంగాణ దళారుల సిండికేట్ కు కొందరు అవినీతి అధికారుల మద్దతు దండిగా ఉందని వారు ఆరోపిస్తున్నారురాష్ట్ర ప్రభుత్వం వడ్లకు ఇస్తున్న మద్దతు ధరతో పాటు బోనస్ దక్కించుకోవాలన్న ఆలోచనతోనే దళారులు ఈ అక్రమ దందాకు తెర లేపారని వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. సన్నవడ్లను తెలంగాణ లోని రైస్ మిల్లులకు తీసుకొచ్చి అమ్ముతున్నారనే ఆరోపణలు బాగానే వినిపిస్తున్నాయి. ఆంధ్రా దళారులు. ఏపీ నుంచి ధాన్యంను అక్రమంగా రవాణా చేస్తున్న దళారులకు కొందరు అధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆంధ్రా నుంచి తెలంగాణాకు అక్రమంగా సాగిస్తున్న ధాన్యం లారీల అక్రమ దందాను అడ్డుకునేందుకు సమర్ధులైన అధికారులతో చెక్ పోస్టులను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.



# నామినేషన్ ల జోరు....

**రాజకీయ పార్టీల ర్యాలీల**

**ఎఆచార్లగూడెం ఏకగ్రీవంకు నామినేషన్**

**నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ లు**

**వేర్వేరుగా భారీ ర్యాలీలతో తరలి వచ్చిన కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణులు**

*నేలకొండపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ రెండవ రోజైనా సోమవారం జోరుగా సాగింది. నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబర్ పదవులకు పోటీ చేసేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులు, ఆయా పార్టీల శ్రేణులతో వేర్వేరుగా పెద్ద ఎత్తున గ్రామంలో ర్యాలీలు నిర్వహించి స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ లు దాఖలు చేశారు. సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసుపులేటి శ్రీలత, వార్డు పదవులకు పోటీ చేస్తున్న పలువురు అభ్యర్థులు తమ పార్టీ శ్రేణులతో ర్యాలీగా వచ్చి నామినేషన్ లు దాఖలు చేశారు. అలాగే, స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి సిపిఎం పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శీలం వెంకటలక్ష్మి ౖ, వార్డు పదవులకు పోటీ చేస్తున్న పలువురు అభ్యర్థులు తమ పార్టీ శ్రేణులతో ర్యాలీగా వచ్చి నామినేషన్ లు దాఖలు చేశారు. ఇక్కడి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న బిజెపి పార్టీ అభ్యర్థి ఎలిగేటి కల్పన తన పార్టీ శ్రేణులతో వచ్చి నామినేషన్ దాఖలు చేశారు.ఈ నామినేషన్ ల కార్యక్రమంలో ఆయా పార్టీల జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీ లలో నామినేషన్ లకు ప్రక్రియ ను అధికారులు చేపట్టారు. 10 నామినేషన్ కేంద్రాలలో నామినేషన్ లు వేయటానికి డప్పు, వాయిద్యాలతో భారీ ర్యాలీ నడుమ నామినేషన్లు సందడి నెలకొంది. ఆచార్లగూడెం గ్రామ పంచాయతీ ఎస్సీ మహిళ కు రిజర్వ్ చేయటంతో అన్ని పార్టీలు సమావేశం ను నిర్వహించి ఏకగ్రీవం చేసుకునేందుకు సింగిల్ నామినేషన్ వేశారు. సర్పంచ్, 8 వార్డులకు నామినేషన్ వేశారు. మూటాపురం లో సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు సర్పంచ్ పదవికి నామినేషన్ వేశారు. తిరుమలాపురం తండా సర్పంచ్ పదవికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కమదన ప్రవీణ్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కేంద్రాలను జిల్లా పరిషత్ సీఈవో దీక్షా సందర్శించారు. నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాట్లు గురించి చర్చించారు.






# ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలి..

**కూసుమంచి ఎంపీడీవో జశ్వంత్ కుమార్**

*కూసుమంచి, డిసెంబర్ 1 (ప్రభాతవార్త) :*

ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని కూసుమంచి మండల ఎంపీడీవో తాటిపాముల జశ్వంత్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మండలవ్యాప్తంగా 2వ సాధారణ పంచాయతీ ఎన్నిక లకు నామినేషన్లు స్వీకరిస్తున్న నేపథ్యంలో గ్రామాలలో ఎక్కడకూడా రాజకీయ నాయకలు గుంపులు గుంపులుగా, ర్యాలీలు తీస్తూ నామినేషన్ కేంద్రాలకు రావద్దని, అది ఎన్నికల నియమావళికి పూర్తి విరుద్ధమని తెలిపారు. అలా జరిగితే ఎన్నికల నియమాళిని ఉల్లంఘించినట్లేనని అలాంటి సమూహం, గ్రూపుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఈ ప్రకటన ద్వార మండల ప్రజలకు తెలియజేశారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, స్వతంత్ర అభ్యర్థులు గ్రామాలలో అధికారులకు సహకరించి ఈ నామినేషన్ల కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో ముగిసేలా సహకరించాలని కోరారు.



# మాజీ ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరికలు

*కూసుమంచి, డిసెంబర్ 1 (ప్రభాతవార్త) :*

మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లోకి చేరికలు జోరుగా సాగుతున్నాయి. కూసుమంచి మండలంలోని కొత్తూరు, కోక్యాతండా గ్రామాలలో పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందాళ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుకు పునాది బీఆర్ఎస్ పార్టీతోనే నని అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చి మోసం చేసిందని, అందుకు నిదర్శనం నేటి చేరికలన్నారు. ఈ సందర్భంగా కందాళ సమక్షంలో కొత్తూరు గ్రామంనుంచి లొడిగ వెంకటరమణ, బజ్జూరి ఉపేందర్ రెడ్డి, రమణారెడ్డి, నక్క గోపి, పమ్మి ఉపేంద్రాచారి, ముస్కుల మాధవ్ రెడ్డి, ఇరండి నవీన్, బాణోత్ ప్రసాద్, కిరణ్, జాల శ్రీకాంత్ లను గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే కోక్యాతండా నుంచి పాండ్యానాయక్, బాబూరావు, శంకర్, రవి, మహేష్, నరేష్, ఉపేందర్, నాగేశ్వరరావు, తదితరులు పార్టీలో చేరారు. ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ అండదండలు ఉంటాయని కందాళ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వేముల వీరయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మారుద్దాం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు**

**విద్యార్థులతో ప్రతిజ్ఞ**

**ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు**






**ఖమ్మం వైద్య విభాగం, డిసెంబర్ 1(ప్రభాతవార్త)**

ఖమ్మం జిల్లాను ఎయిడ్స్/ హెచ్ఐవి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు అన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాను సారం డాక్టర్ డి.రామారావు అధ్యక్షతన స్థానిక యస్.ఆర్. బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.రామారావు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాను హెచ్ఐవి రహిత జిల్లాగా మార్చాలని, ముఖ్యంగా యువత హెచ్ఐవి గురించి పూర్తిగా అవగాహన తెచ్చుకొని సమాజంలో అందరికీ హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అదే విధంగా హెచ్ఐవి బారిన పడిన వారి పట్ల వివక్షత చూపించకుండా వారికి జీవించే హక్కు ఉందని తెలుసుకొని వారికి సమాజం లో సముచిత స్థానం ఇవ్వాలని తెలియజేశారు. హెచ్ఐవి బారిన పడకుండా అందరూ భాద్యతతో వ్యవహరించి హెచ్ఐవి గురించి తెలుసుకోవాలని ఈ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులతో నర్సింగ్ కళాశాల విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. అందరూ హెచ్ఐవి టెస్ట్ చేయించుకోవాలని, హెచ్ఐవి టెస్ట్ చేయించుకోవ డానికి సిగ్గుపడవద్దని తెలియజేశారు. ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, ప్రతి ప్రాథమిక,పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ఐవి టెస్ట్ ఉచితంగా చేస్తారని పాజిటివ్ అయిన వ్యక్తులను ఏఆర్టీ సర్వీసెస్ కు అనుసంధానం చేస్తారని తెలియజేశారు. అనంతరం క్షయ నివారణ అధికారి డాక్టర్ వి.సుబ్బారావు మాట్లాడుతూ... తెలంగాణ స్టేట్ కంట్రోల్ సొసైటీ విధించిన లక్ష్యాలను అందుకోవడంలో ఖమ్మం జిల్లా ముదంజలో ఉందని తెలియజేశారు.అలాగే జిల్లాలో హెచ్ఐవి నిర్మూలల కొరకై జరుగుతున్న వివిధ ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థ ల కార్యక్రమాలను అందరికీ విపులంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో క్విజ్ కాంపిటీషన్లో విజేతగా నిలిచిన ఏ.ఎస్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిని దేవిశ్రీ,ప్రసన్న ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి పై అవగాహన కరపత్రాలు పంచి హెచ్ఐవి పై అవగాహన కొరకు కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు.

ఖమ్మం జిల్లాలో హెచ్ఐవి నిర్మూలన, నియంత్రణలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ప్రభుత్వ, స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రశంస పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుమాధవ్ రావు, జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. నరేందర్, డి సి హెచ్ ఎస్ డా.రాజశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.అరుణ దేవి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందీప్, ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా. సునంద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చెంచురత్నం, డాక్టర్ మోహన్‌రావు, ఏఆర్టీ సీనియర్ మెడికల్ ఆఫీసర్, డిఈఎంఓ సుబ్రహ్మణ్యం, హెచ్ ఈ అన్వర్, జిల్లా హెచ్ఐవి ప్రోగ్రాం మేనేజర్ ఎన్.స్వప్న మాధురి, సిబ్బంది మహమూద్ అలీ, రామకృష్ణ, ఏఆర్టి, ఐసీటీసీ, పిపిటీసిటి !! జి ఎస్ ఆర్ ఎస్ సిబ్బంది, క్రిస్టియన్ సర్వీసెస్ యూనిట్ ప్రతినిధి, సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధి, ఆశా పాజిటివ్ పీపుల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యన్.శంకర్,సి యస్ సి సిబ్బంది, జాగృతి సంస్థ మేనేజర్ హలీం, సిబ్బంది, జనవాణి స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ ప్రతాప్, సిబ్బంది, యస్ యస్ కె మేనేజర్ రామకృష్ణ, సిబ్బంది, లింక్ వర్కర్స్ డి ఆర్ పి శివ, సిబ్బంది, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది, మమత నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ప్రభుత్వ ఫిమేల్ కళాశాల విద్యార్థినులు, పులిపాటి ప్రసాద్ పారామెడికల్ కళాశాల విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.




## నేటి సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

**సమీక్ష సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**


జిల్లా కేంద్రం సమీపంలోని పాల్వంచ నవభారత్ లోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్పష్టం చేసారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు లో పోలీసు అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు.అదనపు ఎస్పీ 01, డిఎస్పీ05, సిఐలు30, ఎస్సైలు62, ఏఎస్ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు 300, హోమ్గార్డ్స్160, 07 స్పెషల్ పార్టీలు, 02 ఏఆర్ ప్లాటున్స్ మొత్తం 900 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును 15 సెక్టార్లుగా విభజించి, ఆయా సెక్టార్లకు డీఎస్పీలను ఇన్‌చార్జీలుగా నియమించడం జరిగిందన్నారు. ప్రత్యేక భద్రతా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తాయన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులను గమనిస్తే వెంటనే పై అధికారులకు తెలియజేయాలని ఎస్పీ అన్నారు. తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సమావేశంలో పాల్గొన్న అధికారులకు ఎస్పీ సూచించారు.

## యూనివర్సిటీ ప్రారంభోత్సవాని తరలిరావాలి

**నేడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభోత్సవం**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**



కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ ప్రాంతంలో నూతనంగా స్థాపించబడుతున్న చారిత్రాత్మక డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలిరావాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. సోమవారం అయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కొత్తగూడెం జిల్లాలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపన గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు. డిసెంబర్ 2న జరిగే యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొంటుండగా రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, జిల్లా ఇన్ చార్జ్ మినిస్టర్ వాకిటి శ్రీహరి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరామ్ నాయక్, ఉమ్మడి జిల్లాల శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు కూనంనేని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని కూనంనేని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూనంనేని ప్రజలకు పిలుపునిచ్చారు.

## పకడ్బందీగా పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలి

**సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్‌రెడ్డి**

**కొత్తగూడెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీ ఎన్నికలు పక్కడిబందిగా నిర్వహించాలి అని సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 సందర్భంలో, జిల్లా ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్, గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి, ఎలక్షన్ ఎక్స పెన్డిచర్ పరిశీలకురాలు లావణ్యతో కలిసి, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, ఏ ఓ లు, ఏ ఈ ఓ లతో సమావేశమై ఎన్నికల ఏర్పాట్లు, నిర్వహణ, భద్రతా చర్యలు, పోలింగ్‌కు సంబంధించిన అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... నోడల్ అధికారులు, పోలీస్ సిబ్బంది మరియు అన్ని సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించి, ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలి అని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల భద్రతా ఏర్పాట్లను క్రమానుగుణంగా పరిశీలించాలని, అన్ని శాఖలు సమన్వయం గా పనిచేయాలని ఆయన స్పష్టంగా ఆదేశించారు. మొదటి దశ నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసుకుని, రెండవ దశ నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. పోలింగ్ రోజు, ముందురోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పటిష్ట భద్రత, మద్యం నియంత్రణ, పోలింగ్ నిర్వహణలో తగిన సమగ్రత కోసం వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై కూడా సవివరమైన సూచనలు అందించారు. అన్ని కార్యకలాపాలు తగిన విధంగా కొనసాగుతున్నాయా అని నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలు తక్షణమే పరిష్కరించబడేలా అధికారులకు ఆదేశించారు. రోజు వారి నివేదికలు క్రమం తప్పకుండ సమయానసారం అందించాలని అన్నారు. ఎలక్షన్ వ్యయ పరిశీలకురాలు లావణ్య మాట్లాడుతూ, అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా కట్టుదిట్టమైన నియంత్రణ చర్యలు అమలు చేయాలని, ఎఫ్ఎస్ఈ (ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్), ఎస్ఎస్ఈ (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్) బృందాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ నిర్వహించమని సూచించారు. అభ్యర్థుల ఖర్చులు, పత్రికా ప్రచారం, సోషల్ మీడియా వ్యూహాలు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశం లో సిపిఓ సంజీవరావు, ఇన్చార్జి డిపిఓ సుధీర్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి, ఏవోలు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో రాజుకున్న ఎన్నికల రాజకీయం

**. వ్యూహాలు, ప్రతివ్యూహాలతో పంచాయితీ పోరుకు పార్టీలు సిద్ధం**
**ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు**
**ఆశావాహులతో గ్రామాల్లో ఎన్నికల సందడి**

కారేపల్లి డిసెంబర్ 1 ప్రభాత వార

పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించడంతో గ్రామాలలో పార్టీలు వ్యూహాత్మకంగా ఎన్నికల బరిలోకి దిగాలని, విజయం సాధించే అభ్యర్థులనే, గెలుపు గుర్రాలనే బరిలో నిలపాలని తెగ కసరత్తులు చేస్తున్నాయి. సర్పంచ్ పదవులను ఆశించే ఆశావాహులు నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాకముందే ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీలో సర్పంచి పదవులకు పోటీ చేసే అభ్యర్థుల అనేక గ్రామపంచాయతీ లలో అధికంగా ఉండడంతో పార్టీ నేతలకు తలనొప్పిగా మారింది. పరిస్థితిని గమనించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ పలు పంచాయతీలలో ముఖ్య నేతలను కలిసి సమన్వయంతో ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకునే క్రమంలో కృషి చేయాలని ఆదేశించారు. అయితే ప్రధానంగా మండల కేంద్రమైన కారేపల్లి గ్రామపంచాయతీ జనరల్ కావడంతో అధికార కాంగ్రెస్ పార్టీలో సర్పంచ్ కు పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య నలుగురికి పైగా ఉండటంతో మండల కాంగ్రెస్ పార్టీకి సవాలుగా నిలుస్తుంది. లేకపోతే ఆశావాహులు అందరూ పోటీలో ఉంటే పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయ అవకాశాలు కష్టతరంగా మారుతాయి అని సీనియర్ కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇదే పరిస్థితి పలు మేజర్ గ్రామపంచాయతీలలో కొనసాగుతుంది. సింగరేణి మండలంలో మూడవ విడత యందు నామినేషన్ల ప్రక్రియ డిసెంబర్ మూడో తేదీ నుండి ప్రారంభమవుతుంది. పంచాయతీల ఎన్నికలు డిసెంబర్ 17వ తేదీన నిర్వహించనున్నారు. ఇక బరిలో నిలిచే అభ్యర్థులు, ఆశావహులతో గ్రామాలలో ఎన్నికల సందడి కనిపిస్తోంది. మండలంలో లో స్థానిక ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకోవడానికి ఈ ఎన్నికలు తమకు ఎంతో ఉపకరిస్తాయని ఆయా పార్టీల నాయకులు సమావేశాలు నిర్వహిస్తూ, సమీకరణలు మొదలుపెట్టారు. ఇప్పటికే చాలా గ్రామాలలో వివిధ పార్టీల నుంచి బరిలోకి దిగుతున్న సర్పంచ్, వార్డు సభ్యుల జాబితా దాదాపుగా ఖరారైంది. ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలు, అమలు చేస్తున్న పథకాలు కాంగ్రెస్ పార్టీ విజయాన్ని చేకూరుస్తాయని అధికార పార్టీ నేతలు ధీమాతో ఉన్నారు. అయితే అధికార పార్టీ వైపల్యాన్ని మా అభ్యర్థుల విజయానికి దోహదం చేస్తాయని బిఆర్ఎస్ వామపక్ష పార్టీలు భావిస్తున్నారు

# భూషయ్య పార్టీకి చేసిన సేవలు అజరామరం

ఏన్కూరు, డిసెంబర్ 01, ప్రభాత వార్త



:మండల కేంద్రమైన ఏనుకూరు గ్రామానికి చెందిన సీపీఐ పార్టీ మండల సీని యర్ నాయకులు అమరజీవి మేడా భూషయ్య పార్టీకి చేసిన సేవలు ఆజరా మరం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి..కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కొనియాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ మం డల సీనియర్ నాయకులు అమరజీవి మేడా భూషయ్య చిత్ర పటానికి సీపీ ఐ నాయకులు..మండల నాయకులు..వివిధ పార్టీల నాయకులు పూలమాల లు వేసి..నివాళులర్పించి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంతాప సభ సీ పీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సంతాప సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి..కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు..సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు హాజరై మాట్లాడుతూ..మేడా భూషయ్య భారత క మ్యూనిస్టు పార్టీని ఏనుకూరు మండలంలో పార్టీని పెంచడంలో కీలక పాత్ర పోషించారని..గత స్థానిక ఎన్నికలలో సర్పంచ్..ఎంపీటీసీలను గెలిపించడం లో వారి పాత్ర కీలకం అని వారు కొనియాడారు..పార్టీకి గడ్డు పరిస్థితులు వ చ్చినా గాని పార్టీకి పెద్ద దిక్కుగా ఉండి కార్యకర్తలకు ధైర్యం నింపుతూ పార్టి అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని అన్నారు. మేడా భూషయ్య ఆరోగ్యం స రిగా లేనప్పటికీ పార్టీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాల్లో పాల్గొనేవారని..సీ నియర్ నాయకులుగా ఉండి పార్టీకి చేసిన సేవలు మరిచిపోలేనివి అని వా రు అన్నారు.వారి కుటుంబానికి సీపీఐ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వారు అన్నారు.ఈ సంతాప సభకు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు దొండ పాటి రమేష్,జిల్లా నాయకులు తెప్పాల సత్యం,అమరనేని వీరభద్రం,చంద్ర నరేంద్ర కుమార్,సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు,దొంతిబోయిన నాగేశ్వరావు కాంగ్రెస్ నాయ కులు విజయబాయి,టీడీపీ నాయకులు తాళ్లూరి అప్పారావు,మండల అధ్య క్షుడు జాస్తి జనార్ధన్,మండలంలోని వివిధ పార్టీ ప్రముఖులు నాయకులు త దితరులు పాల్గొన్నారు.

## వైరాలో గీతాజయంతి వేడుకలు
## భగవద్గీత 700 శ్లోకాల పారాయణం

వైరా టౌన్ డిసెంబర్ 1 (ప్రభాతవార్త )



శ్రీకృష్ణుడు అర్జునునికిభగవద్గీతనుఉపదేశించిన రోజు ఇది కౌరవులు పాండవులు యుద్ధ రంగంలో నిలబడి యుద్ధానికి మరి కొంత సమయంలో సిద్ధమవుతుండగా అర్జునుడు నిర్వేదాన్ని పొందుతాడు అప్పుడు శ్రీకృష్ణుడు ఈసృష్టి విశేషాన్ని వివరంగా చెబుతూ ఆ సృష్టింపబడ్డ ప్రపంచాన్ని తానెలా నడుపుతూ ఉంటాడో ఆ వివరాన్ని కూడా చెప్పి ప్రతి వ్యక్తి కర్తవ్యాన్ని మరువరాదనే విశేషాన్ని అర్జునునికి చెప్పిన అతి పవిత్రమైన రోజు గీతా జయంతి అని శ్రీకృష్ణ పరమాత్మ తన అవతార జీవితకాలంఅనగాద్వాపరయుగంలో రెండు మనోజ్ఞ మనోహర్ గానాలను చేశారు. వాటిలో ఒకటి మురళీ గానం అదే వేణు గానం రెండోది గీతా గానం అని వివరిస్తూ పారాయణ రూపంలో వైరాలో రాయపూడి వెంకటేష్ రజిని దంపతుల స్వగృహంలో సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు గీతా జయంతి సందర్భంగా సామూహిక గీతా పారాయణం జరిగింది. భగవద్గీత 700 శ్లోకాల సామూహిక పారాయణం విజయవంతంగా మహిళ భక్తులు భక్తులుకనీవినీ ఎరుగని రీతిలో ఈ పారాయణంలో 50 మంది ఏకకంఠంతో మూడు గంటలసేపు కూర్చొని 700 శ్లోకాలు పారాయణం చేయడం చాలా బృహత్తరంగా జరిగింది . అనంతరం హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి నటరాజ భక్త బృందం సత్య సాయిబాబా నిస్వార్థ సేవకులు తదితర భక్త బృందం పాల్గొన్నారు .

## ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టి ఎయి డ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ నెల్లూరి చందన, డాక్టర్ శిరీష, ఆరోగ్య విస్తరణ అధికారి కే.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్స వం ను పురస్కరించుకొని ఎయిడ్స్ వలన కలిగే అనర్థాలను వివరిస్తూ మండల కేంద్రంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్త లు గ్రామ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వ హించారు. ప్రధాన సెంటర్ లో మానవ హా రం కూడా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాల న్నారు. అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ సాధ్యమన్నారు. సమాజ భాగస్వామ్యమే ఎయిడ్స్ సమస్యకు పరిష్కారం మార్గం అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలని కోరారు. మందులు ఉచితంగా స్థానిక వైద్యశాల లో అందజేయడం జరుగుతుందని తెలి పారు. ర్యాలీ, మానవహారం కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రాధాకృష్ణ, హెచ్ వి లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమల య్య, స్టాఫ్ నర్స్ పుష్పలత, ల్యాబ్ టెక్నీషి యన్ కల్లూరి ఉమామహేశ్వరరావు, ఏఎన్ఎంలు వెంకటరమణ, ఉష, ఆశా కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



ఏన్కూరు, డిసెంబర్ 01, ప్రభాత వార్త :

మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆక స్మికంగా కల్లూరు డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ బాబు తనిఖీ చేశారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను..మందుల స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. హాస్పటల్లో రికార్డులు పరిశీలించి..ఓపి సేవ లు..రక్త పరీక్షలు తదితర వాటి గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు.రో గులకు అందే వైద్య సేవలు.. వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై ఆయన సమీక్షించినారు. ఈ సందర్భంగా కల్లూరు డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ ఓ డా క్టర్ ప్రదీప్ బాబు మాట్లాడుతూ..గర్భిణీ మహిళలు..పిల్లలు..వృద్ధులు..తది తరులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించా లని ఆయన ఆదేశించారు. అదే విధంగా జాతీయ ఎయిడ్స్ దినోత్సవంను పు రస్కరించుకొని గర్భిణీ మహిళలకు ఎయిడ్స్ పై ప్రత్యేక అవగాహన సదస్సు ను నిర్వహించారు. మండల కేంద్రమైన ఏనుకూరులోని తెలంగాణ రాష్ట్ర గు రుకుల బాలుర..జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి వ్యా ప్తి నివారణ..నిర్మూలన పై డాక్టర్ ప్రదీప్ బాబు పూర్తి అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించి తగిన జాగ్రత్తలు సూచించారు. పాఠశాలలో విద్యార్థులచే మా నవహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ బాబు మాట్లాడుతూ..ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవగాహన కలిగి ఉం డాలని ఆయన అన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని..జాగ్రత్తలు పాటిం చాలన్నారు. ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్య త అని ఆయన అన్నారు. విద్యార్థులు ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండా లనీ ఆయన అన్నారు. ఎయిడ్స్ వ్యాధి అవగాహనతోనే అంతం అవుతుంద ని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భూక్యా రాములు, కల్లూరు డివి జన్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్, పాఠశాల ప్రిన్సి పాల్ వేము రాజు, పీహెచ్ పుణ్యవతి, హెల్త్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్, ల్యాబ్ టె క్నీషియన్ ఉప్పెర్ల వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి లో బిజెపి కార్యాలయం ప్రారంభం



కారేపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ మండిపూడి వీర నాగేశ్వరరావు చేతుల మీదుగా స్థానిక బస్టాండ్ సెంటర్లో సోమవారం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బానోతు వీరన్న, అజ్మీర బిచ్చా నాయకు, తురక నారాయణ, మాన్సింగ్, పోదేం రామ్మూర్తి, జెట్టా నాయక్ సుజాత, రాంబాబు, విజయ బాయి తదితరులు పాల్గొన్నారు.

## నూతన మద్యం దుకాణాన్ని ప్రారంభించి న గోపాల రెడ్డి

కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

కామేపల్లి క్రాస్ రోడ్ లోని మద్యం దుకాణానికి పండితాపురం గ్రామానికి చెందిన బాధా వత్ నాగరాజు ఎంపికయ్యారు. సోమవా రం నుండి కొత్తగా మద్యం దుకాణాలను అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు ర్నారెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభ ద్రం లు ప్రారంభించారు. మద్యం దుకా ణాలను ప్రశాంతంగా నడుపుకోవాలని, మద్యం సేవించిన వారు కొద్దిగా ఇబ్బంది పెట్టినప్పటికీ దుకాణ యజమాని సహ నంతో ఉండాలని సూచించారు.